

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 18 | జూలై | 2025 | పేజీలు : 18


# మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్దపీట



పలు వ్యాపారలలో మహిళలు ఆర్థికంగా ఎదగాలి

మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్పించాలన్న మంత్రి సీతక్క

ములుగు, సూర్య ప్రతినిధి జూలై 17 (మేజర్ న్యూస్): రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మిగతా 2లో..



# గుట్టుగా గుడుంబా తయారీ



గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా అమ్మకాలు

పల్లెల నుంచి పట్టణాల దాక జోరుగా విక్రయాలు

మద్యానికి బదులు, సారా తాగుతున్న పేదలు

గుడుంబా మూలలపై దృష్టి సారించని ఎక్సైజ్ శాఖ

లంచాల మత్తులో

తూగుతున్న ఎక్సైజ్ అధికారులు

వెంకటాపురంనూగూరు జూలై 17 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల వ్యాప్తంగా పల్లెల్లో, మారుమూల గ్రామాల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్నా నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంది. గుడుంబా తయారీదారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మిగతా 6లో..



2 లో

## యూరియా కోసం

# రైతుల బారులు

క్యూలైన్ లో చెప్పులు, బుక్కులు

## గ్రేటర్ కు

# జాతీయ స్థాయిలో 22 వ ర్యాంకు

స్వచ్ఛ సర్వేక్షన్ 3-10 లక్షల జనాభా కేటగిరి లో రాష్ట్ర స్థాయిలో నగరానికి అగ్రస్థానం

తొలిసారి జీ ఎఫ్ సి లో స్టార్ రేటింగ్ పొందిన జీడబ్ల్యుఎంసి

ఉత్తమ ర్యాంకులు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మేయర్ గుండు సుధారాణి





8 లో

## ట్విట్టర్ వేదికగా జనగామ జిల్లా కలెక్టర్ ను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎన్ఏఎస్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా ఉన్నత ప్రతిభ కనబరిచిన 50 జిల్లాలో తెలుగు రాష్ట్రాల్లో ఒక్క జనగామ కే చోటు

కలెక్టర్ దిశానిర్దేశంతో అభ్యసన ఫలితాల సాధనలో విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ




5 లో

# ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ



5 లో

కాజీపేట్ లోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్

జిఎం ను కలిసి రైల్వే అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేసిన నాయిని

# మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

మొదటి పేజీ తరువాయి..

నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సిఈఓ సేర్ప్ పి. కత్యాయని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత తమ దేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ





ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు నియోజకవర్గంలో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల



రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

### మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు



మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్ధరించామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు.

### ప్రభుత్వ పథకాలతో జిల్లాలో మహిళల అభివృద్ధి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలు ఆర్థికంగా పెట్టుబడి పెట్టని పరిస్థితిలో ఉన్న మహిళలకు లక్ష రూపాయల ముందస్తు రుణాలను ముందస్తు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కలెక్టరేట్, రామప్ప, ఐటీడీఏ, బోగత జలపాతం, జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని, రానున్న రోజులలో లక్నవరం, బ్లాక్ బెర్రీ పర్యటక ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏపిఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# చెరువు కట్టలను పరిశీలించిన ఐబీ డీఈ చిందం శ్రీనివాస్

గోవిందరావుపేట, జూలై 17 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలోని మచ్చాపూర్ గ్రామ పరిసరాల్లో గల చింతలకుంట, యాపలకుంట కట్టలను గురువారం ఐబి డిఇ చిందం శ్రీనివాస్ పరిశీలించారు చింతలకుంట కట్ట బలహీనంగా ఉందనే సమాచారం రావడంతో ఆయన కుంట కట్టలను పరిశీలించారు. ఆయన వెంట మచ్చాపూర్ కార్యదర్శి పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు బారులు

### క్యూలైన్ లో చెప్పులు, బుక్కులు

పరకాల, జూలై 17, మేజర్ న్యూస్, ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేస్తున్నారనే సమాచారం తో గురువారం పరకాల వ్యయసాయ మార్కెట్ కు రైతులు భారీగా తరలి





వచ్చారు. భారీ సంఖ్యలో తరలి వచ్చిన రైతులు క్యూలైన్ లో వేచిఉండగా మరి కొంత మంది రైతులు చెప్పులు, బక్కులు క్యూలో పెట్టి యూరియ కోసం పడిగాపులు కాశారు. రైతుల ఆధార్ కార్డులు తీసుకొని రైతులకు యూరియా పంపిణి చేశారు. తమ పంట చేలకు అవసరమైన యూరియాను ప్రభుత్వం వెంటనే అందించాలని రైతులు కోరారు.



## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఫోక్సోకోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ను నూతనంగా నియమ నియామకమైన ఫోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపెల్లి వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.కలెక్టర్ కు పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్యను కలెక్టర్ అభినందించారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి మృతదేహనికి పూలమాల వేసి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు



ఏటూరునాగారం, జులై 17,( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరునాగారం మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జనగాం సంపత్, తల్లి నర్సక్క ఇటీవల, అనారోగ్యం తో మృతి చెందగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో గురువారం, మృతదేహనికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం పదిహేను వేల రూపాయలు అంద చేసి కుటుంబ సభ్యుల ను అండగా నిలిచిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న,మండల సహాయ కార్యదర్శి ముమ్మానేని రమేష్,కె రతన్, సునార్కని శ్రీనివాస్,కొండగొర్ల రాంబాబు, నాగరాజు,కొండాయి రమేష్, యాదగిరి స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూర్ లో అగ్రికల్చర్ ఏడి ఫెర్టిలైజర్ షాపుల ఆకస్మిక తనిఖీ

### నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే ఫెర్టిలైజర్ షాపుల లైసెన్సులు రద్దు చేస్తాం మరిపెడ ఏడి విజయ్ చంద్ర

తొర్రూర్ జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక పట్టణ కేంద్రంలో ఫెర్టిలైజర్ షాపులను మరిపెడ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ఏడి) అధికారి ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగింది. రైతులకు అమ్ముతున్న సీడ్స్ శాంపిల్లు కలెక్ట్ చేసుకోవడం జరిగింది. ఎరువులను నిర్ణీత ధరలకు అమ్మకాలు జరుపుతున్నారా లేదా దానికి సంబంధించిన వివరాలు షాపు యజమానులను అడిగి తెలుసుకున్నారు. విత్తనాలు ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది. గురువారం ఈ సందర్భంగా ఏడి విజయ్ చంద్ర మాట్లాడుతూ రైతులకు నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మినట్లు తన దృష్టికి వస్తే ఫెర్టిలైజర్ షాప్ యజమానుల లైసెన్స్ రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు. పలు షాపుల్లో యూరియాను ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలువడంతో, వారి యొక్క గోడం పాయింట్లు స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిపినట్లైతే రైతులు తన దృష్టికి తీసుకురావాలని, పేర్కొన్నారు. రైతులు కొనుగోలు చేసిన ప్రతి సీడ్స్ కు పెస్టిసైడ్స్ మందులకు బిల్స్ పేపర్



రైతులకు ఇవ్వాలన్నారు. ప్రతి ఫెర్టిలైజర్ షాప్ ముందు స్టాక్ వివరాలు పట్టికను ఏర్పాటు చేసి నిర్ణీత ఎరువుల విత్తనాల ధరల పట్టిక ను కూడా రైతులకు తెలిసే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తనిఖీ చేసిన ఫెర్టిలైజర్ షాపుల యాజమాన్లకు నోటీసులు జారీ చేయడం జరిగిందని ఏడి తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఏవో డి రామ నరసయ్య, ఏ ఈ ఓ లు భరత్ ,వినయ్ లు తదితరులు పాల్గొన్నారు.





# దంతాలపల్లి సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపు రద్దు చేయాలి

### యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని

### దంతాలపల్లి ఎంఈఓ కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘాల ధర్నా

### తెలంగాణ విద్యార్థి ఉద్యోగజే ఏ సి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్

### తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్

దంతాలపల్లి జూలై17(సూర్య న్యూస్): మండల కేంద్రంలోని నిబంధన లకు విరుద్ధంగా నడుస్తున్న సెయింట్ మేరీ పాఠశాల పర్మిషన్ రద్దుచేసి, యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చయ్యాలని మండల ఎంఈఓ కార్యాలయం ఎదుట విద్యార్థి సంఘాలఅద్వర్యం లో ధర్నా నిర్వహించారుఈ





సందర్భంగా తెలంగాణ విద్యార్థి,నిరుద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ పంతం విజయేందర్, తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ టి యస్ యఫ్ రాష్ట్ర నాయకులు వెలిశాల శ్యామ్ డిమాండ్ చేశారు, నిబంధనలకు విరుద్ధంగా అర్హత లేని కేరళ ఒరిస్సా ఉపాధ్యాయులతో విద్యాబోధన చేపిస్తూ, ఫైర్ సేఫ్టీ లేకుండా బస్సులకు, ఫిట్నెస్ లేకుండా, పాఠ్య పుస్తకాలు, యూనిఫాం టైబెల్టు లు ఏ దేచ్ఛగా పాఠశాలలోనే అమ్ముతూ ఐఐటి మెడికల్ ఫౌండేషన్ల పేరుతోఅధిక ఫీజుల వసూలు చేస్తున్న సెయింట్ మేరీ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు గత పది రోజుల క్రితం ఎంఈఓకు వినతిపత్రం ఇచ్చినప్పటికీ దర్యాప్తు చేసి ఇప్పటివరకు పాఠశాలపై చర్య తీసుకోకపోవడం లో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు, జిల్లా విద్యాశాఖఅధికారులు చర్యలు తీసుకోకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇకనైనా స్పందించి పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సునీల్ ప్రవీణ్ వెంకన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు





# విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ విద్యా ప్రగతికి బాటలు వేయాలి

**విద్యలో రాణించాలంటే అదనపు తరగతులు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీ**

**విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం**

**సౌకర్యాలపై కలెక్టర్ సంతృప్తి**

చిట్యాల, జులై 17 మేజర్ న్యూస్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోను రాణించి నెంబర్ వన్ స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు కలెక్టర్ కు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం స్టోర్ రూము, వంట గదిని పరిశీలించి వంట గది నిర్వహణను స్వయంగా ఫోటో తీసుకున్నారు. 10వ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో హిందీ పాఠం





చదివించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో బాగా రాణించాలంటే ఉదయం, సాయంత్రం అదనపు తరగతులు నిర్వహించాలని ప్రిన్సిపల్ కు సూచించారు. విద్యార్థులతో స్నేహ పూర్వకంగా ఉండాలని, తల్లిదండ్రులు నుండి దూరం వచ్చి చదువుకుంటున్నారని, విద్యార్థులను మన పిల్లలుగా భావించి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతూ, విద్యా ప్రగతికి బాటలు వేయాలని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత, పరిశుభ్రత, నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ భోజనం బావుంది. స్టోర్ రూమ్ నిర్వహణ బావుంది. ఇలానే నిర్వహించండని సిబ్బందిని అభినందించారు. విద్యార్థులకు వసతి, భోజనంతో విద్యాభ్యాసానికి మంచి వాతావరణం కల్పించడంలో ఉపాధ్యాయుల కృషి ని ప్రశంసించారు. పాఠశాలల్లో మురుగు నీరు వెళ్లేందుకు అవుట్ లెట్, కాంపౌండ్ వాల్, సోలార్ విద్యుత్తు సౌకర్యం కల్పించాలని ప్రిన్సిపాల్ సుమలత కోరగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఎంపీడీవో జయశ్రీ, ఎంఈఓ కోడెపాక రఘుపతి, ప్రిన్సిపల్ సుమలత, ఎంపీఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి



**బీఆర్ ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్**

స్టేషన్ ఘనపూర్, జులై 17,మేజర్ న్యూస్(సూర్య): ఈ నెల19 నఉదయం 11 గంటలకు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని అన్విక కన్వెన్షన్ హాల్ లో బీ ఆర్ ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ పిలుపునిచ్చారు. గురువారండివిజన్ కేంద్రంలోనిపార్టీ కార్యాలయంలో గణేష్ మాట్లాడుతూఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య హాజరవుతారని పేర్కొన్నారు.కావున ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్లు, నియోజక వర్గ కో ఆర్డినేటర్లు, స్టేషన్ ఘనపూర్ మండల మాజీ ప్రజా ప్రతినిధులు,ఇంచార్జి,మండల కో ఆర్డినేటర్లు, మండల మాజీ ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ ప్రతినిధులు,క్లస్టర్ ఇంచార్జిలు ,మహిళ నాయకులు,యువ నాయకులు,సోషల్ మీడియా వారియర్స్, ముఖ్య నాయకులు తప్పనిసరి పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ కూడా డైరెక్టర్ ఆకుల కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కెనపల్లి బాలరాజ్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తాటికొండ సురేష్ కుమార్, మాజీ చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ ఇనుగాల నరసింహారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం గణేష్ , మాజీ తిరుమలనాథ అలయం చైర్మన్ కుంభం కుమారస్వామి, యూత్ నియోజకవర్గ అధ్యక్షులు మారపల్లి ప్రసాద్ బాబు, యూత్ మండల అధ్యక్షుడు గుండె మల్లేష్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జైపాల్ నాయక్, గుర్రం ఏసుబాబు పాల్గొన్నారు.



# రైల్వే జిఎం సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ ను కలిసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**జాన్ పాక వద్ద ఆర్ యు బి కు బదులు ఆర్ఓబి నిర్మించాలని**

**కోరిన కలెక్టర్, కుడా చైర్మన్, వైస్ చైర్ పర్సన్**



వరంగల్, జూలై 17, మేజర్ న్యూస్ సూర్య: సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవను గురువారం కాజీపేటలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్ పర్సన్ చాహత్ బాజ్పాయ్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ లోని జాన్ పాక ఎల్ సి 63ఏ ను మూసి వేస్తూ రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మించాలని రైల్వే అధికారులు నిర్ణయించిన నేపథ్యంలో దాని ప్రక్క నుండి కుడా ఆధ్వర్యంలో ఇన్నర్ రింగ్ రోడ్ ఏర్పాటు చేస్తున్నందున రైల్వే అండర్ బ్రిడ్జ్ కు బదులు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని కలెక్టర్, కుడా చైర్మన్, వైస్ చైర్మన్ లు రైల్వే జీఎంకు కోరగా పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వీరి వెంట కుడా పిఓ అజిత్ రెడ్డి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి మహిళలు ఎదగాలి

## సంఘంలోని తోటి మహిళలకు చేయూత అందించాలి

## వ్యాపార రంగాలలో మహిళలదే పై చేయి కావాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 17, మేజర్ న్యూస్ సూర్య: ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి మహిళలు ఎదగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. గురువారం జనగామ పట్టణంలోని ఓం సాయి గార్డెన్స్ లో ఇందిర మహిళ శక్తి సంఘాల సంబరాలు వేడుకల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆర్.టి.ఐ. సభ్యులు అభి గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ,అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా మహిళ సంఘాలు పలు వ్యాపార రంగాలలో ప్రావీణ్యత సాధిస్తూ అభివృద్ధి పథంలో సాధికారత దిశగా దూసుకుపోతున్న నేపద్యాలను సభ దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వ్యాపార రంగాలలో మరింత ప్రావీణ్యత పొంది అభివృద్ధి పై పట్టు సాధిస్తూ ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి మహిళలు ఎదగాలన్నారు. మహిళలందరు కోటీశ్వరులు కావాలన్నారు. మహిళలకు ఇందిర మహిళ క్యాంటీన్ లు కలక్టరేట్ లో, జనగామ మున్సిపాలిటీ లో, పాలకుర్తిలో, బచ్చన్నపేట లో ఏర్పాటు చేయగా విజయవంతం గా నిర్వహించడం తో అభినందించారు. ప్రభుత్వం తోడ్పాటు అందిస్తున్నందున పరిశ్రమలపై దృష్టి పెట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు, ధాన్యం కొనుగోళ్లతో ఇప్పటికే అభివృద్ధి పథంలో రాణిస్తున్నారని, ఇదే స్ఫూర్తితో బస్ ల కొనుగోలు చేపట్టారని, సోలార్ యూనిట్ల స్థాపన, పెట్రోల్ బంక్ ల ఏర్పాటు తో కోటీశ్వరులు కావాలన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు. ప్రతి సెంటర్ లో ఆగస్టు 15వ తేదీ లోపు 50 వనిత టీ స్టాల్ లను చేపట్టాలని పేర్కొన్నారు. పిల్లలను చదివించాలని, ఆడపిల్లలను తప్పక చదివించాలని, విద్యతో రాణిస్తే భవిష్యత్ పై నమ్మకం ఏర్పడుతుందన్నారు. స్కూల్ యూనిఫామ్ లను పాఠశాలలు ప్రారంభంలోనే మొదటి జత అందించి సత్తా చాటారన్నారు.సఖి సెంటర్ ను మహిళలు ఉపయోగించు కోవాలన్నారు. మన ఊరు... మన నీరు కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో సోక్ పిట్ ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఉద్యమంలా చేపట్టి విస్తృత పరచాలన్నారు. కార్యక్రమంలో అదనపు డి.ఆర్.డి.ఓ. నూరుద్దీన్, డి.పి.ఎం. నళిని నారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








# ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

హనుమకొండ, జూలై 17, మేజర్ న్యూస్: ప్రాజెక్టు ను త్వరితగతిన పూర్తి చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ అన్నారు. గురువారం జిఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ డివిజన్లోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కాజీపేట్ ను తనిఖీ చేశారు. కాజీపేటలో నూతన రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కోసం జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. సంబంధిత అధికారులు పనుల పురోగతిపై సమగ్ర నివేదికను జనరల్ మేనేజర్ కి వివరించారు. ప్రాజెక్ట్ను త్వరితగతిన పూర్తి చేసేలా పనులను మరింత వేగవంతంగా కొనసాగించాలని డివిజన్ అధికారులకు సూచించారు. నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను కూడా పరిశీలిస్తూ అన్ని భద్రతా మార్గదర్శకాలు మరియు విధానాలు తప్పకుండా పాటించేలా సూపర్ వైజర్లు, అధికారులు నిర్ధారించుకోవాలని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే చేపడుతున్న అభివృద్ధి ప్రణాళికలు తెలిపారు. సికింద్రాబాద్ నుండి కాజీపేట సెక్షన్ వరకు నిర్వహించిన రియర్ విండో తనిఖీలో ట్రాక్లు , సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతా అంశాలను పరిశీలించారు. యాదాద్రి, జనగామ రైల్వే స్టేషన్లను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్టు తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా స్టేషన్లలో చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించినట్లు పేర్కొన్నారు. కాజీపేటలోని కాకతీయ రన్నింగ్ రూమ్ను తనిఖీ చేసి, సిబ్బందికి అందుతున్న సౌకర్యాల గురించి లోకో పైలెట్లతో సంభాషించినట్లు తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆయన మొక్కను నాటారు. అనంతరం జిఎం కాజీపేట రైల్వే స్టేషన్ను క్షుణ్ణంగా చేసిన తనిఖీలో ఆయన ప్రయాణీకుల సౌకర్యాలను సమీక్షించారు. సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. కాజీపేటలోని సిబ్బంది లాబీ , రిలే గదిని కూడా పరిశీలించారు. కాజీపేటలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసి తన ప్రాంతానికి సంబంధించిన రైలు అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. జిఎం వివిధ ప్రజా ప్రతినిధుల నుండి కూడా విజ్ఞాపనలను స్వీకరించారు.





## ట్విట్టర్ వేదికగా జనగామ జిల్లా కలెక్టర్ ను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 17, మేజర్ న్యూస్ సూర్య: ఎన్ ఏ ఎస్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 50 జిల్లాలో జనగామ కు చోటు దక్కిన నేపథ్యంలో నిత్యం సమీక్షలు, సందర్శనలతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిశా నిర్దేశం వేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను గురువారం ట్విట్టర్ వేదికగా కలెక్టర్ ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. నిరంతరం సమీక్షలు, పరిశీలనలతో జిల్లా విద్యాశాఖ కు దేశ వ్యాప్తంగా వివిధ అంశాల్లో మంచి ర్యాంకులు వచ్చేలా చేసిన కలెక్టర్ డీఈవో భోజన్న, జిల్లా విద్య శాఖ సిబ్బంది కి ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందిస్తున్న క్రమంలో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాల్సిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా పాఠ్యాంశాల బోధన తీరు ఉండాలని కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ప్రతి విద్యార్థి లో అంతర్గతంగా ప్రతిభ దాగి ఉంటుందని, ఉపాధ్యాయులు వారి బోధన తీరుతో వారిలో ఉన్న సామర్థ్యాలు గుర్తించినప్పుడు అవి బయటకు వస్తాయని తెలిపారు. ఇందులో భాగంగానే ఎన్ఏఎస్ పరీక్ష కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు. వివిధ శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు సాధికారత కల్పించి ప్రశ్నల నిధి ని తయారీ చేసి సబ్జెక్ట్ ఫోరమ్ల ద్వారా ఉపాధ్యాయులకు క్రమం తప్పకుండా ఆన్లైన్ సెషన్లను ఏర్పాటు చేశామన్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఎన్ఏఎస్ సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహించి నిరంతర మూల్యాంకనం కోసం వారాంతపు లఘు పరీక్షలు నిర్వహించి, తరగతి స్థాయిలో ప్రతిరోజూ నమూనా ప్రశ్నలు చర్చించడం, ఉపాధ్యాయులచే విద్యార్థుల దత్తత, మార్గదర్శకత్వం, ఎన్ఏఎస్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించామని తెలిపారు.

### జీవంతరావుపల్లి లో పూర్తి కావస్తున్న

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు

**ములుగు టౌన్ లో 91 ఇండ్లు మంజూరు**

**ఇంకా ప్రారంభం కానీ పనులు**

**10 ఇండ్లకు మాత్రమే ముగ్గులు పోసిన వైనం**



ములుగు టౌన్, జులై 17, (మేజర్ న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ములుగు పట్టణంలో ఇంకా మొదలు పెట్టనే లేదు. ఇండ్లు మంజూరైన వారికి ఇప్పటికే ఇండ్ల మంజూరి పత్రాలు అందజేశారు. అయినప్పటికీ ఇండ్ల నిర్మాణ పనుల లో అడుగు ముందుకు పడటం లేదు. ములుగు టౌన్ లో 91 ఇండ్లు మంజూరు కాగా అందులో ఇప్పటి వరకు కేవలం 10 ఇండ్ల కు మాత్రమే ముగ్గులు పోసినట్లు తెలుస్తోంది. మిగతా వాటిని ఎపుడు స్టార్ట్ చేస్తారో తెలియని పరిస్థితి ఉన్నది. ఇదిలా ఉంటే ములుగు జిల్లాలో మొదట జీవంతరావుపల్లి గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పాయిలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి ఇక్కడ మొత్తం 56 ఇండ్లను మంజూరు చేశారు. ఇందులో 41 ఇండ్ల కు ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు. ఇందులో ఒకటవ విడత కింద 24 మందికి పనులు పూర్తి చేసిన వారికి ఒక లక్ష రూపాయలు మంజూరు చేశారు. అదేవిధంగా రెండో విడత కింద పనులు పూర్తి చేసిన వారికి నలుగురికీ మరో లక్ష రూపాయలు మంజూరు చేశారు. మొత్తం 4 విడతలలో ప్రభుత్వం ఇట్టి నిధులను మంజూరు చేయనుంది. 3వ విడతలో 2 లక్ష లు, 4 విడతలో 1 లక్ష రూపాయలు లబ్దిదారులకు ఇవ్వనున్నది. అలాగే బండా రుపల్లి లో 34 ఇండ్లు మంజూరు అయినట్లు ములుగు మున్సిపల్ కమిషనర్ జనగాం సంపత్ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉంటే మొత్తం ములుగు నియోజక వర్గంలో అర్హులైన వారందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి సీతక్క ఒక పక్క చెబుతుండగా మంజూరైన వాటికి అధికారులు ఇంకా పనులు మొదలు పెట్టించకపోవ డం విమర్శలకు దారి తీస్తోంది. బండా రుపల్లి, జీవంత్ రావుపల్లీ గతంలో సెపరేట్ గ్రామ పంచాయతీలుగా ఉండగా ప్రస్తుతం ములుగు మున్సిపాలిటీ ఏర్పాటు తో ములుగు పరిధికి వచ్చినట్లు అయింది.

# గుట్టుగా గుడుంబా తయారీ

మొదటి పేజీ తరువాయి..

మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గతంలో గుడుంబా తయారు చేసేవాళ్లకు గత ప్రభుత్వం పునరావాసం కల్పిస్తూ పలు పథకాలను అమలు చేసింది. అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని పల్లెల్లో, గ్రామాల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గుడుంబా కేవలం పల్లెలు, తండాలకే పరిమితం కాకుండా ఇప్పుడు పట్టణాలకు సైతం పాకింది. గతంలో ఎక్సైజ్, పోలీస్ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడులు చేసి గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.

### జోరుగా నాటుసారా తయారీ

మండలంలో నాటుసారా తయారీ జోరందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరల్లో లభించే గుడుంబా వైపు మరులుతున్నారు. దీంతో పల్లెలతో పాటు పట్టణా ల్లోనూ సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని వివిధ ప్రాంతాల్లో సారా విచ్చలవిడిగా తయారవుతోంది. గుట్టుచప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రవాణా చేస్తున్నారు. బెస్త గూడెం చర్చి పేట నేరాలు పేట వాడగూడెం నాయకులగూడెం వెంగళరావుపేట పాలెం చొక్కాల వీర భద్రవరం మారుమూల గ్రామాల్లో, అటవీ ప్రాంతాల్లో గుడుంబా తయారీ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ద్విచక్రవాహనాలపై ఇతర గ్రామాలు, పట్టణాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు సారా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్దఎత్తున తయారుచేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్దఎత్తున సాగేది. అప్పట్లో గత ప్రభుత్వం తయారీకి అడ్డుకట్ట వేయడానికి బెల్లం తయారీని నిషేధించింది. దీంతో పాటు సారా తయారీకి అలవాటు పడిన కుటుంబాలకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించారు. అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో తిరిగి సారా గుప్పు మంటోంది. కొందరు తమ కోసం ఇప్పపువ్వుతో మేలి రకం సారా తయారు చేసుకుని తాగుతుండగా మరికొందరు ఇప్పపువ్వుతో పాటు బెల్లం, కుళ్లిన అరటిపండ్లు, ఇతర మత్తు పదార్థాలతో గుడుంబా తయారు చేసి దందా సాగిస్తున్నారు.

### మందుబాబులు నాటుసారా వైపు

మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం సారాకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం తాగాలంటే



వందల రూపాయలు వెచించాల్సి వస్తోంది. క్వాటర్ మద్యం కోనాలన్నా రూ.200 లకు పైగానే ఖర్చవుతోంది. ఇలాంటి సమయంలో తక్కువ ధరల్లో దొరుకుతున్న గుడుంబా తాగేందుకు మందుబాబులు నాటుసారా వైపు చూస్తున్నారు. మండలంలోని బస్టాండ్ సెంటర్ కూడళ్లలో పేదలు, కూలీలు నివసించే పలు కాలనీల్లో గుడుంబా, సారాను కొందరు సిమెంట్ పని చేసే తాపీ మేస్త్రిలు ఇనుప వస్తువులు కొనుగోలు తయారు చేసే వ్యక్తులు ఎక్కువగా తాగుతున్నట్లు తెలుస్తోంది. గుడుంబా అమ్మకాలు గుట్టు చప్పుడు కాకుండా చాప కింద నీరులా పారుతుంది. రోజువారి కూలీ పనులు చేసుకుని బతికేవారు చాలా మంది సారా, గుడుంబా తాగుతున్నట్లు సమాచారం.

### గుడుంబాపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు

మండలంలోని నిషేధిత గుడుంబాపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేకపోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గుట్టుగా తయారీ చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. వర్షాకాలం సీజన్ కావడంతో పంట చేన్ల వద్ద గుట్టుగా తయారు చేస్తున్నారు. అయితే అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు తండాలపై దాడులు నిర్వహించి సారా అమ్మకాలపై వెతుకుతున్నారు. మూలాలను వెతకకుండా ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తున్నారు. సారా ఎక్కడ తయారు చేస్తున్నారో గుర్తించి పక్కా వ్యూహంతో దాడులు చేస్తే అసలు నిందితులు దొరికే అవకాశం ఉంది.

# భద్రతపై మహిళలకు భరోసా కల్పించడం కోసం షీ టీం ఏర్పాటు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

నర్సంపేట, జూలై 17, మేజర్ న్యూస్ సూర్య: నర్సంపేట డివిజన్ పరిధిలోని మహిళలు, విద్యార్థుల భద్రత పై భరోసా కల్పించడంలో భాగంగా నర్సంపేటలో షీ టీం ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ తెలిపారు. నర్సంపేట డివిజన్ పరిధిలో మహిళల భద్రత కోసం నర్సంపేట పట్టణ కేంద్రంలో పోలీస్ సిబ్బంది నివాస సముదాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం కార్యాలయాన్ని సి పి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సంపేట నూతనం గా ఏర్పాటు చేసిన షీ టీం విభాగం నిర్వహించాల్సిన విధులపై షీ టీం ఏసిపి సదయ్య పోలీస్ కమిషనర్కు వివరించగా, మహిళ, కాలేజీ,పాఠశాల



విద్యార్థునుల భద్రత కోసం షీ టీం తరుపున కాలేజీ విద్యార్థునులు అకతాయిల నుండి తమకు తాము రక్షించుకొనేందుగాను షీ టీం




ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫేన్స్లో భాగం విద్యార్థునులకు మార్షల్ ఆర్ట్సో శిక్షణ అందించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నర్సంపేట పట్టణంలో ఉన్నత విద్యకు సంబంధించిన కళాశాలతో పాటు, చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో వివిధ అవసరాల కొసం నర్సంపేట నగరానికి వచ్చి పోయే మహిళలతో పాటు స్థానిక మహిళలు, విద్యార్థునులకు భద్రత కల్పించడం కోసమే నర్సంపేటలో షీ టీం విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్




పరిధిలో ప్రస్తుతం మూడు షీ టీంలు పనిచేస్తున్నాయని, ఎవరైన ఆకతాయిలు మహిళలను వేధించిన, లైంగిక వేధింపులు గురిచేసిన తక్షణమే నర్సంపేట టీం విభాగం ఫోన్ నంబర్ 8712552326 సమాచారం అందించాలన్నారు. నర్సంపేటలో ఏర్పాటు చేసినట్లే రాబోవు రోజుల్లో జనగామ జిల్లా కేంద్రంలోను షీ టీంను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా అవకాశాన్ని బట్టి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరిన్ని షీ టీం బృందాలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమములో ఈస్ట్జోన్ డిసిపి అంకిత్ కుమార్, నర్సంపేట,షీ టీం ఏసిపిలు రవీందర్ రెడ్డి, సదయ్యా, వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత, నర్సంపేట ఇన్స్పెక్టర్ రఘు, దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయిరమణ, నర్సంపేట డివిజన్ ఎస్.ఐలు ఇతర పోలీస్సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో అనేక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

మహిళా సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నాం

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

పరకాలలో నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి, కలెక్టర్లు స్నేహ శబరిష్, డాక్టర్ సత్య శారద



పరకాల, జూలై 17, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మున్సిపల్ పరిధిలోని మహాదేవ కన్వెన్షన్ హాలులో ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా పరకాల నియోజకవర్గంలోని మహిళా సంఘాల సభ్యులకు వడ్డీ లేని రుణాల పంపిణీ, పరకాల నడికూడ మండలాలకు చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, హనుమకొండ, వరంగల్ జిల్లాల డిఆర్డిఓలు మేన శ్రీను, కౌసల్య దేవి లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బ్యాంకు లింకేజీ రుణాలలో 2024- 25 సంవత్సరానికి గాను నియోజక వర్గంలోని పలు మండలాలకు రూ. 118 కోట్లు, 2025- 26 సంవత్సరానికి గాను రూ. 17 కోట్లు , వడ్డీ లేని రుణాలలో 2024 -25 సంవత్సరానికి గాను రూ. 3.85 కోట్లు, 2025-26 సంవత్సరానికి గాను రూ. 78 లక్షలు, లోన్ బీమా కింద 34 క్లేయిమ్ లను పరిష్కరించి రూ. 30.26 లక్షలు, ఆరు ప్రమాద బీమా క్లెయిమ్ లను పరిష్కరించి రూ.60 లక్షలు చెక్కులను, అదేవిధంగా గీసుకొండ, సంగెం మండలాలకు సంబంధించి వడ్డీ లేని రుణాలు రూ. 6.78 ఓట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 13.42 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కులను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, కలెక్టర్, జిల్లా అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గతంలో మహిళలు అనేక ఇబ్బందులను ఎదుర్కొనే వారని, నేడు విభిన్న రంగాల్లో రాణిస్తూ ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని తెలిపారు. 3238 మహిళా సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. మహిళలు తమ సొంత కాళ్లపై ఆర్థికంగా నిలబడేలా ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విజయవంతంగా సాగుతున్న పాకాల మహిళా బ్యాంక్ మాదిరిగా రాబోయే రోజుల్లో ప్రతి మండలానికి ఒక మహిళా బ్యాంకు ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు.



### కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో అనేక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం

### జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పం తో అనేక పథకాలను అమలు చేస్తుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరకాల పరిధిలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో త్వరలో మహిళా డైరీ, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సహకారం తో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పరకాల నియోజకవర్గానికి సంబంధించి వడ్డీ లేని రుణాలను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు సృజనాత్మకంగా ఆలోచించి ఏదైనా ఒక యూనిట్ ను ఎంచుకున్నట్లయితే స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా ప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు.



### మహిళా సంఘాలకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నాం: జిల్లా కలెక్టర్ సత్య శారద

పరకాల నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు కోట్లాది రూపాయల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. అదేవిధంగా మహిళా డైరీ కి ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసుకునేందుకు స్థలాలను గుర్తించే ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. సెర్ప్ డైరెక్టర్ రజిత మాట్లాడుతూ వేల కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందన్నారు. మహిళా సంఘాలలో ఉన్న సభ్యులు తమ తమ గ్రామాల్లో మహిళా సంఘాలలో సభ్యులుగా లేని వారిని సభ్యులుగా చేర్పించాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్, తదితరులను మహిళా సంఘాల సభ్యులు, అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులను ఎమ్మెల్యే, కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. అనంతనం నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా రేవూరి మాట్లాడారు. సమావేశంలో పలు మండలాలు చెందిన మహిళా సంఘాల సభ్యులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలతో కలుగుతున్న ప్రయోజనాల గురించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పరకాల,నడికూడ తహసీల్దార్లు, విజయలక్ష్మి, డిఆర్డిఏ అధికారులు, నియోజకవర్గంలోని వివిధ మండలాల చెందిన మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర క్రీడ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులు

కాళేశ్వరం జులై 17 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్ర క్రీడ పాఠశాలకు ఎంపికయ్యారు. ఈనెల 1నుండి 8వరకు హైదరాబాదులోని హకీంపేట్ క్రీడా పాఠశాల ఆవరణలో జరిగిన ఎంపిక పోటీలలో జిల్లా నుండి ముగ్గురు విద్యార్థినీలు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నాలుగవ తరగతి లో తమ స్థానాలను సుస్థిరం చేసు కున్నారు. ఎంపికైన వారిలో కోల శాన్వి, గంట హరిచందన, నాగుల తులసి అనే ముగ్గురు చిన్నారులు కాళేశ్వర గ్రామం నుండి ఎంపిక య్యారు. ముగ్గురిలో ఇద్దరు చిన్నారు లు ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు చిన్నారులకు అభినందనలు తెలిపారు . రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహిస్తున్న మంథని నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతమైన కాళేశ్వరం నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక అవ్వడం పట్ల మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. దీనితోపాటు స్థానికంగా కూడా గ్రామస్తుల నుండి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నారు.



# వరుణుడి కోసం ఎదురుచూస్తున్న చెరువులు.. అన్నదాతలు...

### లక్నవరంలో 18 ఫీట్లుకు చేరిన నీరు

### ఎండిపోతున్న వరి నారు మల్లు

గోవిందరావుపేట, 17 (మేజర్ న్యూస్ సూర్య) : మండలంలో ఇప్పటివరకు పూర్తి స్థాయిలో వర్షాలు కురవపోవడంతో రైతుల తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే వరి నాట్ల కోసం పోసిన నారు ఎండిపోయే ప్రమాదం దగ్గర పడుతుంది. నిత్యం రైతులు వర్షం కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి మండలంలో నెలకొంది. మండలంలో ప్రధాన సాగునీటి వనరైన లక్ష వరం చెరువులో 18 సీట్లు మేర వర్షపు నీరు వచ్చి చేరింది. మండల వ్యాప్తంగా 112 చెరువులు, కుంటల కింద 8300 ఎకరాలు ఆయకట్టు సాగులో ఉంది. మండలంలో ప్రధాన సాగునీటి వనరులుగా లక్నవరం చెరువు, గౌరారం, రంగాపూర్, గుండ్లవాగు ప్రాజెక్టుల కింద రైతుల పెద్ద సంఖ్యలో వరి సాగు చేస్తున్నారు. వీటితో కలిపి మండలంలో 112 చెరువుల కుంటలు కింద వరి సాగు అవుతుంది అయితే వీటిలో లక్ష్మీపురం రాజు గారి కుంట మాత్రమే ఇప్పటివరకు పూర్తిస్థాయిలో నీటిమట్టం రాగా మిగతా గుంటలలో ఇప్పటివరకు కనీసం నీటిమట్టం కూడా లేదు. దీంతో వరుణుడి కోసం రైతులు, కుంటలు ఎదురుచూస్తున్నాయి.

# మహిళలు కోటీశ్వరులు గా ఎదగాలి

ప్రతి ఒక్క మహిళ ఆర్థిక అభివృద్ధి సాధించాలి

సంఘంలోని మహిళ తోటి మహిళలకు చేయూత అందించాలి

వ్యాపార రంగాలలో మహిళలదే పై చేయి కావాలి

ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి మహిళలు ఎదగాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్







పాలకుర్తి జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య): పాలకుర్తి మండల కేంద్రం లో బషారత్ ఫంక్షన్ హాల్లో ఇందిర మహిళ శక్తి సంఘాల సంబరాలు వేడుకల కార్యక్రమం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిణియన్ వసంత ఆధ్వర్యంలో నిర్వహించగా జనగామ జిల్లా ఆర్.టి.ఐ. సభ్యులు అభి గౌడ్,పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య మంజుల, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొని కేక్ ను కట్ చేసి మహిళలకు తినిపించి స్ఫూర్తి ఇచ్చారు.ఈ సందర్భంగా మహిళ సంఘాలు వివిధ వ్యాపార రంగాలను చేపట్టి ఆర్థిక పురోగతి సాధిస్తూ అభివృద్ధి పథంలో సాధికారత దిశగా దూసుకుపోతున్న నేపద్యాలను సభ దృష్టికి తీసుకొచ్చారు.కలెక్టర్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... 4247 సంఘాలకు 13 కోట్లు జమ చేశామని, 410 కోట్ల లక్ష్యాలకు గాను 420 కోట్లు సాధించడం అభినందనీయమన్నారు.ఏప్రిల్ నుండి ఇప్పుడీ వరకు 34 కోట్ల బ్యాంక్ లింకేజీ అందించామన్నారు.లోన్ బీమా క్రింద32 మందికి 30 లక్షలు అందించామని, చనిపోయిన3గ్గురికి ఒక్కొక్కరికి10 లక్షలు చొప్పున 30 లక్షలు అందించామన్నారు.రానున్న రోజుల్లో వ్యాపార రంగాలలో మరింత ప్రావీణ్యత పొంది అభివృద్ధి పై పట్టు సాధిస్తూ...ఆర్థిక రంగాన్ని శాసించే స్థాయికి ఎదగాలన్నారు. మహిళలందరు కోటీశ్వరులు కావాలన్నారు. మహిళలకు ఇందిర మహిళ క్యాంటీన్ లు కలక్టరేట్ లో, జనగామ మున్సిపాలిటీ లో, పాలకుర్తిలో, బచ్చన్నపేట లో ఏర్పాటు చేయగా విజయవంతం గా నిర్వహించడం తో అభినందించారు.ప్రభుత్వం తోడ్పాటు అందిస్తున్నం దిన పరిశ్రమలపై దృష్టి పెట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులు, ధాన్యం కొనుగోళ్లతో ఇప్పటికే అభివృద్ధి పథంలో రాణిస్తున్నారని, ఇదే స్ఫూర్తితో బస్ ల కొనుగోలు చేపట్టారని, సోలార్ యూనిట్ల స్థాపన, పెట్రోల్ బంక్ ల ఏర్పాటు తో కోటీశ్వరులు కావాలన్నదే ప్రభుత్వ ఆశయం అన్నారు.ప్రతి సెంటర్ లో ఆగస్టు 15వ తేదీ లోపు 50 వనిత టే స్టాల్ లను చేపట్టాలన్నారు. జిరాక్స్, స్టేషనరీ ఏర్పాటు చేసుకొని ఆర్థిక పురోగతి సాధించాలన్నారు.330 స్కూల్స్ లో మరమ్మతులు చేపట్టి మరుగుదొడ్లు, త్రాగునీరు వంటి సౌకర్యాలు కల్పించామన్నారు.పిల్లలను తప్పక చదివించాలని, ఆడపిల్లలను తప్పక చదివించాలని,విద్యతో రాణిస్తే భవిష్యత్ పై నమ్మకం ఏర్పడుతుందన్నారు.స్కూల్ యూనిఫామ్ లను కుట్టిన వారికి జతకు 50 రూ.లు ఉండేదని 75కు పెంచామని, 100 రూ.లకు కృషి చేస్తామన్నారు. మహిళా సంఘాలు పాఠశాలలు ప్రారంభంలోనే మొదటి జత అందించి సత్తా చాటారన్నారు.సఖి సెంటర్ ను మహిళలు ఉపయోగించు కోవాలన్నారు.మన ఊరు... మన నీరు కార్యక్రమంలో తక్కువ ఖర్చుతో సోక్ పిట్ ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఉద్యమంలా చేపట్టి విస్తృత పరచాలన్నారు.పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్దిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన నిర్మించుకోవాలని, ఇది మొదటి విడత మాత్రమే నని, ఇంకా రెండు విడతలుగా చేపట్టి అర్హులైన వారందరికీ మంజూరు చేస్తామన్నారు.మహిళలు వ్యాపార రంగాలలో రాణిస్తూ మరింతగా ఎదగాలన్నదే తన అభిప్రాయం గా తెలిపారు. ఆత్మవిశ్వాసం తో ముందడుగు వేయాలని ఆత్మ స్థైర్యం పెంపొందించుకోవాలన్నారు.అనంతరం 408 సంఘాలకు 34.31 కోట్లు బ్యాంక్ రుణాలు, 13.34 కోట్లు వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ బస్ లకు 2 మండలాలకు 1.40 లక్షలు అందించారు. రేషన్ కార్డు లు పంపిణీ చేశారు.అంతకుముందు సి.ఎస్.సి.లో వనమహోత్సవం సందర్భంగా అదనపు కలెక్టర్ తో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు.హాస్పిటల్ తనిఖీ చేశారు.. పేషంట్ లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అదనపు డి.ఆర్.డి.ఓ.నూరుద్దీన్, మహబూబాబాద్ అదనపు డి.ఆర్.డి.ఓ.శ్రీనివాస్, డి.పి.ఎం. నళిని నారాయణ, చాకలి ఐలమ్మ జిల్లా సమైక్య అధ్యక్షురాలు పులిపంపుల మమత,పాలకుర్తి తహసీల్దార్ నాగేశ్వర చారీ, ఎంపీడీఓ రవీందర్, ఏపీఎం నరేందర్,ఆర్ ఐ రాకేష్, మండల సమైక్య అధ్యక్షురాలు గునిగంటి భాగ్యలక్ష్మి మరియు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జులై 17,మేజర్ న్యూస్ (సూర్య): పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాయ్స్ ఆశ్రమ పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో మాట్లాడుతూ చదువుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం పరిసరాలు , డైనింగ్ హాల్, స్టడీ రూమ్, మరుగుదొడ్లు, లను పరిశీలించారు. వసతి గృహంలో పరిశుభ్రత పాటిస్తూ, నిత్యం శానిటేషన్ చెయ్యాలని, పిల్లలకు షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని, సూచించారు.



## స్వచ్ఛ సర్వేక్షన్ -2024 లో గ్రేటర్ కు

# జాతీయ స్థాయిలో 22 వ ర్యాంకు



వరంగల్ టౌన్, జూలై 17, మేజర్ న్యూస్ సూర్య: స్వచ్ఛ సర్వేక్షన్ -2024 లో వరంగల్ మహా నగర పాలక సంస్థ జాతీయ స్థాయి లో 22 వ, రాష్ట్ర స్థాయి లో , 3- 10 లక్షల జనాభా కేటగిరి లో వరంగల్ మహా నగరానికి అగ్రస్థానం దక్కింది. రాష్ట్ర స్థాయిలో సమగ్రంగా 4వ స్థానం సాధించింది. స్వచ్ఛ సర్వేక్షన్ లో మొదటి సారిగా మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ ప్రవేశపెట్టిన గార్బేజ్ ఫ్రీ సిటీ గుర్తింపు అంశం లో ప్రవేశపెట్టిన తొలిసారే నగరానికి స్టార్ రేటింగ్ దక్కడం పట్ల గ్రేటర్ నగరవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ( ఓడిఎఫ్)+,+ సిటీ గా నగరం గత 6 సంవత్సరాలుగా గుర్తింపు పొందుతూ అదే ఒరవడిని నిరంతరం గా కొనసాగిస్తూ స్థిరమైన పారిశుద్ధ్య నిర్వహణకు నిదర్శనం గా నిలుస్తూ ఈ సారి కూడా అట్టి ఘనతను గ్రేటర్ దక్కించుకుంది.ఇట్టి విజయాల వెనుక ప్రజల భాగస్వామ్యం, శాస్త్రీయ వ్యర్థ నిర్వహణతో పాటు పారదర్శక పాలన ఉన్నాయి. ప్రతి ఇంటి నుండి తడి, పొడి వ్యర్థాలను వేరుగా సేకరించడం, ఇంటి వద్ద కంపోస్టింగ్ తయారీ, రెండు డబ్బాల వినియోగంపై దృష్టి పెట్టి అవగాహన కల్పించడం ద్వారా ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. సానిటేషన్ కార్మికులకు శిక్షణ, పర్యవేక్షణ వ్యవస్థలు, ఐఈసీ ప్రచారాల ద్వారా శుభ్రత ఉద్యమంగా మారింది..జిడబ్ల్యు ఎంసీ తన కృషితో వరంగల్ను మరింత శుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యంగా మార్చే దిశగా ముందడుగు వేస్తోంది. వరుసగా ఆరు సార్లు 2019, 2020, 2021, 2022,2023,2024 సంవత్సరాలలో చోటు దక్కడం తో వరంగల్ గ్రేటర్ కార్పొరేషన్ హ్యాట్రిక్ ను దాటి ఘనత సాధించిన అతి కొద్ది నగరాల్లో చోటు దక్కింది. మహా నగరంలో బహిరంగ రహిత మల, మూత్ర విసర్జనకు తగినన్ని పబ్లిక్ టాయిలెట్లు, ఇళ్లలో వ్యక్తిగత మరుగుదొడ్లు, ఆధునిక విధానాల ద్వారా టాయిలెట్లు నిర్వహణ, శాస్త్రీయ పద్ధతుల్లో మానవ వ్యర్థాల శుద్ధికరణ చేపట్టడం జరుగుతున్నది. మహా నగరానికి ఉత్తమ ర్యాంకు దక్కడం హర్షణీయం :: నగర మేయర్ గుండు సుధారాణి గ్రేటర్ వరంగల్ నగరానికి ఉత్తమ ర్యాంకు దక్కడం పట్ల నగర మేయర్ గుండు సుధారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ, అందులో సౌకర్యాల ఏర్పాట్ల తో పాటు మురుగునీరు శుద్ధికరణ, (ఎస్.టి.పి), మానవ వ్యర్థాల శుద్ధికరణ (ఎఫ్ ఎస్ టి పి) శుద్ధికరణలో చేపట్టిన విధానాలు, గృహాల నుండి మలాన్ని సేకరించడానికి బల్దియా నుండి సెప్టిక్ ట్యాంక్ లకు అనుమతులు మంజూరు చేసి ప్రతి 3 సంవత్సరాలకు తప్పనిసరిగా సెప్టిక్ ట్యాంక్ లు శుభ్రం చేసుకునేలా ప్రోత్సహిస్తూ డి స్లడ్జింగ్ ఆపరేటర్ లకు శిక్షణ అందజేసి, రక్షక కవచాలు బల్దియా నుండి సెప్టిక్ ట్యాంకర్ లకు అనుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. బల్దియాకు జాతీయ స్థాయి లో 22, రాష్ట్ర స్థాయి లో 4 వ స్థానం, రాష్ట్రం లో అగ్ర స్థానం , రాష్ట్ర స్థాయి లో సమగ్రంగా 4 వ స్థానం, దక్కడానికి సహకరించిన రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ , పర్యావరణ , దేవాదాయ మంత్రి కొండ సురేఖ, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, సాధించడానికి కృషి చేసిన జీ డబ్ల్యూ ఎం సి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు, నగరప్రజలకు ఈ సందర్భం గా మేయర్ ధన్యవాదాలు తెలిపారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులకు రూ.25 వేల ఆర్థిక సహాయం



గీసుగొండ జులై 17 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మనుగొండ గ్రామంలో కాష్ట్రాల గడ్డ వద్ద నుండి పొలాలకు వెళ్ళడానికి రజకులు,రైతులు ఇబ్బందులు పడుతుండటంతో ప్రముఖ జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భరత్ వారికి అండగా నిలిచి రూ.25వేలను రజకులు చాపర్తి నాగుంజు ,చాపర్తి కనకయ్య,చాపర్తి నర్సింహరావులు లకు అందచేశారు .కార్యక్రమంలో చాపర్తి సుధాకర్,చాపర్తి సమ్మయ్య,చాపర్తి సురేష్,చాపర్తి అశోకే,చాపర్తి విశల్,చాపర్తి రాజు పాల్గొన్నారు.

## గంగదేవిపల్లిలో విదేశీ బృందం పర్యటన
### గ్రామంలో జరిగిన అభివృద్ధిపై పరిశీలన
### కమిటీల పనితీరుపై ప్రశంస



గీసుగొండ జులై 17 మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ ఆదర్శ గంగదేవి పల్లి గ్రామాన్ని ఇటలీ, శ్రీలంక,నేపాల్ దేశాల ప్రతినిధులతో పాటు భారత దేశం లోని జమ్మూకాశ్మీర్,ఛత్తీస్గఢ్,తెలంగాణ రాష్ట్రాల స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో పాటు ఇటలీ యూనివర్శిటీ విద్యార్థులు గ్రామాన్ని సంద ర్శించి గ్రామములో జరిగిన అభివృద్ధి పై గ్రామ స్థులతో గురువారం చర్చిం చారు. బాలవికాస అధ్వర్యంలో పీపుల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ కార్యక్రమ ములో భాగంగా గంగదేవిపల్లి సందర్శనకు వచ్చినట్లు బాలవికాస ప్రోగ్రాం డైరెక్టర్ సునీతా రెడ్డి తెలిపారు.కమ్యూనిటీ డ్రైవెన్ సస్టైనబుల్ డెవలప్మెంట్ కోర్సు చదువుతున్న విద్యార్థులు క్షేత్ర స్థాయిలో గ్రామీణ ప్రజల అర్థిక అభివృద్ధి, సమాజంలో వితంతువులు ఎదుర్కొంటున్న సమస్యలు,వారు అధిగమించిన స్వేచ్ఛ అంశాల గురించి అధ్యయనం కొరకు ఈ నెల14 నూాడి 26 వరకు శిక్షణ పొందనున్నట్లు సునిత రెడ్డి తెలిపారు.ఈ సంధర్భంగా శిక్షణా మేనేజర్ కూసం రాజమౌలి మాట్లాడుతూ గంగదేవిపల్లి గ్రామంలో వివిధ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామస్థులను భాగస్వాములను చేసి జాతీయ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకున్నామని తెలిపారు.గ్రామానికీ ఆరు జాతీయ అవార్డులు వచ్చాయని, రాష్ట్ర పతి,దేశ ప్రధాని పలు మార్లు గ్రామ అభివృద్ధిని కొనియడారని గుర్తు చేశారు.గంగదేవిపల్లి ఇంకా ఏ విదమైన అభివృద్ధిని కోరుకుంటుందని బృందం సభ్యులు ప్రశ్నించారు.కాగ గ్రామములో ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్, బీసీ హాస్టల్ ను ఏర్పాటుకు కలిసికట్టుగా కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమములో ఇటలీ కి చెందిన ఆల్ బర్ట్ ఓ, ఫ్రాన్స్, నేపాల్ నుండి అరవింద కుమార్ చౌదటి ,చందా నిషా , శ్రీలంక నుంచి తిరిందు కంసుప్రియ , రోషన్, సీనియర్ అసోసియేట్ కె.రమ,పి అర్ ఏ నిమ్మల శేఖర్,పంచాయతీ కార్యదర్శి కె.రమ్య కుమారి, గ్రామస్థులు కూసం లింగయ్య,కూసం రమేష్, కడారి అశోక్, మేడిక సుశీల, గూడ సరోజన తదితరులు పాల్గొన్నారు.



### సాయిబాబా టెంపుల్,శంకర ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో
# ఉచితంగా కంటి ఆపరేషన్లు



### నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్
### సాయి బాబా ఆలయం చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ కు అభినందనలు
### ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి టి ఎల్ రవి

ఏటూరునాగారం, జులై 17,( మేజర్ న్యూస్ సూర్య ): ఏటూరు నాగారం మండల కేంద్రంలోని సాయిబాబా టెంపుల్ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్,నిరుద్యోగ మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇస్తున్న సాయిబాబా






టెంపుల్లో గురువారం సందర్శించడం జరిగింది.వారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న నిరుద్యోగ మహిళలకు,కుట్టు మిషన్లు ట్రైనింగ్ ఇవ్వడం సంతోషకరమైన వార్త అన్నారు. అదేవిధంగా పేద ప్రజలకు సాయిబాబా టెంపుల్,హైదరాబాద్ వారి శంకర ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ,కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా చెపియ్యేడం, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు రవి ఈసందర్భంగా తెలియజేశారు.ఇట్టి కార్యక్రమం సందర్భంగా స్థానిక ఆర్ ఎం పి డాక్టర్ అల్లుడు జన్మదిన సందర్భంగా విచ్చేసిన వారికి భోజనం పెట్టించారు.ఇట్టి కార్యక్రమంలో ఆలయ అర్చకులు భాను ప్రకాష్ శర్మ, వంగూరి శారదా నాగేశ్వరరావు దంపతులు,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఎక్సైజ్ సూపరింటెండెంట్ దంపతుల పూజలు

గణపురం, జులై 17మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం భూపాలపల్లి, ములుగు జిల్లాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేముల శ్రీనివాస్ రజిని దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కోటగుళ్ళ





పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# వికలాంగ, వృద్ధుల, వితంతుల, ఆసరా పెన్షన్ ల పెంపు పోరాటాన్ని ఉధృతం చేస్తాం



**ఎమ్మార్పియస్, ఎం.ఎస్.పి ములుగు జిల్లా ఇంచార్జీలు చాతాళ్ళ రమేష్ మాదిగ, రాష్ట్ర నేత తడుగుల విజయ్ మాదిగ**

గోవిందరావుపేట, జూలై 17 (మేజర్ న్యూస్ సూర్య) : ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెన్షన్లు మంజూరు చేయాలని ఎంఎస్పి విహెచ్పిఎస్ నేతలు డిమాండ్ చేశారు. ఈనెల 23న వికలాంగుల జిల్లా సదస్సుకు ముఖ్య అతిథులు వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నారని వారు తెలిపారు. మండల కేంద్రంలో గురువారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (విఎచ్ పి యస్), ఎమ్మార్పియస్, ములుగు జిల్లా గోవిందరావుపేట మండల ప్రస్రా కేంద్రంలో ముఖ్యుల సమావేశం విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు కొడారి సాంబయ్య మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ములుగు జిల్లా ఇంచార్జ్ చాతాళ్ళ రమేష్ మాదిగ ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000, ఇతర ఆసరా పెన్షన్లు 4000, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000లు వెంటనే ఇవ్వాలి. హామీ ఇచ్చిన తేది నుండి బకాయిలతో సహా చెల్లించాలి.ఎఐసిసి ఎన్నికల హామీ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో వికలాంగులకు వెంటనే రాజకీయ రిజర్వేషన్ ప్రకటిస్తూ చట్ట సవరణ ఆర్డినెన్స్ ఆదేశాలు జారీ చేయాలి. ఎన్నికల హామి ప్రకారం అన్ని ప్రభుత్వ శాఖలలో, సంస్థలలో చట్ట ప్రకారం క్యాడర్ స్ట్రేంత్ ప్రకారం 4 శాతం ఉద్యోగాల బర్తి చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల రోస్టర్ సంఖ్యను 10లోపు సవరించాలి. ఎస్.ఆర్.డి జిఓ ను తక్షణమే ఇవ్వాలి. డ్రెస్ కోడ్ ఉద్యోగాలలో 4శాతం రిజర్వేషన్ కల్పించాలి, క్యారీ పార్వాడ్ చేసి ఉద్యోగాలను బర్తిచేయాలని, ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల హక్కుల చట్టం 2016 సమర్ధవంతంగా అమలుకై వెంటనే స్వతంత్ర కమిషన్, రాష్ట్ర సలహా సంఘం, జిల్లా కమిటీలు వెంటనే నియమించాలని, ఎన్నికల హామి ప్రకారం అన్ని రకాల ఆర్టిసి బస్సులలో ఉచిత రవాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలోఎంఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం బాబు మాదిగ చామర్తి నాగేశ్వరరావు, సింగార కృష్ణ, సామ అప్పిరెడ్డి, పగడాల భద్రారెడ్డి, ఎన్ ఎమ్ మల్లయ్య, వేల్పుల స్వరూప, మేర భాగ్య, కొండి రమేష్, చుంచు వెంకన్న, కందికట్ల సాంబయ్య,పాల్గొన్నారు.



# తప్పి పోయిన బాలున్ని తల్లికి అప్పగించిన పోలీసులు

స్టేషన్ ఘనపూర్, జులై 17,మేజర్ న్యూస్(సూర్య):తప్పి పోయిన బాలున్ని పోలీసులు తల్లికి అప్పగించారు.స్థానికసీఐ వేణు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.జనగామ జిల్లాస్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామంలో బుధవారం సాయంత్రం 6గంటలకు 8 సంవత్సరాల బాలుడు గ్రామస్తులకు దొరకగా వారు 100 కి డయల్ చేయడం జరిగింది.ఈ మేరకు కానిస్టేబుల్లు బాలున్ని పోలీస్ స్టేషన్ కి తీసుకోని రావడం జరిగింది. ఆ పిల్లవాడితో 5 గంటల సేపు మాట్లాడగా అతడు తన పేరు గణేష్, తల్లి పేరు పుష్పలీల అని, తాను 16 తేదీన ఉదయం 6 గంటలకు ఇంటినుండి బయలుదేరి సికింద్రాబాద్ లో ట్రైన్ ఎక్కి స్టేషన్ ఘనపూర్ రైల్వే స్టేషన్ లో దిగానని చెప్పడం జరిగిందని తెలిపారు.ఈ నేపథ్యంలో ఆ బాలుడు ఒక వాహన దారున్ని లిఫ్ట్ అడిగి నమిలిగొండ గ్రామానికి చేరుకొని చెరువులో ఈత కొట్టి ఊరిలోకి వెళ్ళాడు.గ్రామస్తులు పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగా తనను తీసుకొని వచ్చారని బాలుడు వివరించాడని తెలిపారు. అడ్రస్స్ అడుగగా తెలియదని అనడంతో మొబైల్ ఫోన్ లో లొకేషన్ చూపించగా తాను స్కూల్ కి వెళ్లే ఏరియాను చూపించింది.సదరు బాలుడు తన తల్లితో హైదరాబాద్ లోని దుండిగల్ డబుల్ బెడ్ ఇళ్లలోని 5 వ బ్లాక్ లో ఉంటూ ఎస్ ఆర్ నగర్ లోని ప్రభుత్వ హై స్కూల్ లో చదువుకుంటున్నానని తెలిపాడు. పోలీసులు అతని అడ్రస్స్ కోసం ఎస్ఆర్ నగర్ అలాగే దుండిగల్ పోలీసు స్టేషన్ లకు ఫోన్ చేసి వాళ్ళ అడ్రస్స్ తెలుసుకొని గురువారం హైదరబాద్ లోని దుండిగల్ కు ఆ బాలున్ని సాయి చరణ్ అనే కానిస్టేబుల్ తో పంపించి వాళ్ళ తల్లీకి అప్పగించడం జరిగిందని సీఐ తెలియజేశారు.

# టైలరింగ్ శిక్షణ వల్ల మహిళల ఉపాధి అవకాశాలు మెరుగు

## న్యాయమూర్తి క్షమదేష్ పాండే

వరంగల్ లీగల్: జులై 17: మేజర్ న్యూస్ (సూర్య) టైలరింగ్ శిక్షణ వల్ల మహిళల ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని హనుమకొండ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి క్షమదేష్ పాండే అన్నారు. గురువారం హనుమకొండ ఎస్ఎంఎస్ సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హసన్పర్తి మండలం వంగపాడు గ్రామంలో నిరుపేద మహిళలకు ఉచిత కుట్టి శిక్షణా కార్యక్రమాన్ని సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన రెండో డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ తో కలిసి క్షమాదేష్ పాండే ప్రారంభించారు. ఈ సందర్భంగా సమావేశంలో హాజరైన మహిళలను ఉద్దేశించి న్యాయమూర్తి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో టెక్స్టైల్స్ వస్త్ర పరిశ్రమ ప్రాముఖ్యంగా అభివృద్ధి చెందుతుందని, అందరికీ వ్యాపారానికి అనుగుణంగా అందుబాటులో ఉందని, కావున మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇప్పించడం వలన టెక్స్టైల్స్ పార్కుల్లో ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కూడా మెరుగ్గా లభిస్తాయని, కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాజరైన మహిళలకు సూచించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ట్రిబ్యునల్ సభ్యులు డాక్టర్ అనిత రెడ్డి, కార్పొరేటర్ రవి నాయక్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్, ఫీల్ కోఆర్డినేటర్లు ఈసంపల్లి సుదర్శన్ ,ట్రైనర్ లత, మెడికల్ ఆఫీసర్ రవళి తో పాటు దాదాపు 30 మంది నిరుపేద మహిళల, కౌమార బాలికలు పాల్గొన్నారు









# విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి...



మహబూబాబాద్ జులై 17మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ,పిడిఎస్యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘల ఆధ్వర్యంలో గురువారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 23న జరిగే రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు,కళాశాలల యాజమాన్యాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోనగిరి మధు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మేక వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, పిడిఎస్యు జిల్లా నాయకులు మహేష్, విజయ్,సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# విచారణ పేరుతో కాలయాపన..!



భీమదేవరపల్లి, జూలై 17(మేజర్ న్యూస్ సూర్య):తన సమస్యను పరిష్కరించకుండా అధికారులు విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని ఓ వృద్ధుడు గురువారం ఆవేదన వ్యక్తం చేశాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన సట్ల మొగిలి గత నెల రోజుల క్రితం తనకు సంబంధించిన భూమిలో అక్రమంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం జరుపుతున్నారని డిపిఓ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఇదే విషయంపై మండల అధికారులకు డిపిఓ ఆదేశాలు ఇవ్వగా అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి సమాచారం సేకరించారు. కాగా విచారణకు వచ్చి నెల రోజులు పూర్తయిన ఇప్పటివరకు ఆ రిపోర్ట్ ను జిల్లాస్థాయి కి పంపించలేదని అధికారులు చెబుతున్నట్లు ఆయన వాపోయాడు. వృద్ధాప్యంలో ఉన్న తనకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు త్వరగా విచారణ జరిపి తన భూమిలో నిర్మిస్తున్న ఇంటి నిర్మాణాన్ని ఆపాల్సిందిగా ఈ సందర్భంగా కోరాడు.

# మండలంలో ఇసుక 4000 మొరం 1000 రూపాయలు




## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ముందుకు సాగేదెలా

## ఇందిరమ్మ ఇండ్ల పేర ప్రచారం చేస్తూ అక్రమార్కులు అధిక ధరలకు అమ్మకాలు

## గ్రామాలలో జెసిబి ట్రాక్టర్ల సిండికేటింగ్

నడి కూడ జులై 17 మేజర్ న్యూస్ సూర్య నడి కూడ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారికి కష్టాలు తప్పడం లేదు. సిమెంటు ఇసుక గృహానికి అవసరమైన మెటీరియల్ సుతారి కూళ్ళు విపరీతంగా పెరిగాయి. కొన్ని గ్రామాల్లో ట్రాక్టర్ లోడు ఇసుక 4000 మొరము 1000 రూపాయలకు జెసిబి ట్రాక్టర్ యజమానులు సిండికేట్ గా ఏర్పడి సరఫరా చేస్తుండంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మించుకునేందుకు జింకే పరిస్థితిలు నెలకొన్నాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి జిల్లా స్థాయి అధికారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అవసరమైన అవసరమైన ఇసుక మొరం తక్కువ ధరకు అందించాలని ఆదేశాలు అమలు కావడం లేదు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ నేతలకు సబ్సిడీ ట్రాక్టర్లు అందించడం వారికి రాజకీయ నేపథ్యం ఉండడం మూలంగా గ్రామాలలో ఉండే జెసిబి ట్రాక్టర్ యజమానులు సిండికేట్ గా మారి అధిక ధరలకు ఇసుక మొరం విక్రయాలు జరుపుతున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. కొందరు ట్రాక్టర్ యజమానులు జెసిపి తో చెరువులలో అక్రమ తవ్వకాలు జరుపుతూ ఇందిరమ్మ ఇండ్లకు సరఫరా చేస్తున్నామని ప్రచారం చేసుకుంటూ బహిరంగ మార్కెట్లో విక్రయాలు జరుపుతున్నారని ఆరోపణలు వినవస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిబంధన ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక ఉచితంగా అందిస్తున్నామని చేస్తున్న ప్రకటనలు మండలంలో అమలు కావడం లేదు.. లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ పట్టా సర్టిఫికెట్ తీసుకొని ఇంజనీరింగ్ అధికారుల వద్దకు వెళ్లి ఇంటి నిర్మాణానికి ఎన్ని ట్రిప్పుల ఇసుక అవసరం ఉంటుందో అని రిక్రియేషన్ లెటర్ తీసుకొని స్థానిక తహసిల్దార్ వద్దకు వెళ్లి లబ్ధిదారులకు అవసరమైన ఇసుక అందించేందుకు కూపన్లు అందించవలసి ఉంటుంది. ఇప్పటివరకు మండల స్థాయిలో ఏ ఒక్క లబ్ధిదారులకు కూడా మంజూరు కోసం స్థానిక తహసిల్దార్ ను ఎవరు సంప్రదించలేదని సమాచారం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మండల జిల్లా స్థాయి అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో నిరంతరం సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ పనులు మాత్రం ముందుకు సాగడం లేదని ఆరోపణలు వినవస్తున్నాయి. జిల్లాస్థాయి అధికారులు ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ప్రతినిత్యము నివేదికలు మండల స్థాయి అధికారులు కోరడం వాటికి సంబంధించిన సమాచారాన్ని ఆన్లైన్లో ఎంట్రీ చేయాలని ఆదేశాలు ఉండడం గ్రామస్థాయిలో పనిచేసే సిబ్బందికి ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా ఇందిరమ్మ పేరా కొందరు చేస్తున్న అక్రమ రవాణా అధిక ధరలకు విక్రయిస్తున్న ఇసుక మొరం చేస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని కోరుతున్నారు

# గోదావరి. కోణార్క్.శాతవాహన. చార్మినార్ రైలు డ్రైవర్‌కు హాల్టింగ్ కల్పించాలి



రైల్వే అభివృద్ధి పనులు తొందరగా పూర్తి చేయించాలి.

జనగామ సూర్య ప్రతినిధి, జూలై 17, మేజర్ న్యూస్ సూర్య, జనగామ జిల్లా కేంద్రం అయింది కాబట్టి జనగామలో గోదావరి, కోణార్క్ ,శాతవాహన చార్మినార్, ఎక్స్ప్రెస్లకు హాల్డింగ్ కల్పించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం శ్రీ వాసవ గుప్తను కోరారు. గురువారం జనగామ కు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం శ్రీ వాత్సవ గుప్తా ను బిజెపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి అని ల్ బీజేపీ సిటీ జనరల్ సెక్రటరీ పెద్దోజు జగదీష్, కేశపురం రవి తోకల హరీష్ దూసరి శివకృష్ణ కాసుల శ్రీనివాస్ మొదలగువారు పాల్గొన్నారు,



### ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ఘన నివాళులు
### తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక.



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి. జులై 17 జనగామ పట్టణంలో సంజయ్ నగర్ లో భగత్ సింగ్ చౌక్ వద్ద అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ ఉద్యమా యోధుడు ప్రొఫెసర్ విద్యావేత్త రచయితగా జర్నలిస్టుగా ప్రభంజన్ యాదవ్ కి ఘనంగా నివాళులర్పించి సేవలను కొనియాడిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధకులు మంతెన మణికుమార్ వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ జనగామ జిల్లాకు చెందిన ఉద్యమ నేత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఆవశ్యకతను జిల్లాలోకి తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా విద్యావేత్తగా రచయితగా జర్నలిస్టుగా సేవలందించి అనారోగ్యంతో మృతి చెందిన గౌరవ ప్రొఫెసర్ యాదనాల ప్రభంజన్ యాదవ్ మృతి చెందడం చాలా బాధాకరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి నివాళులర్పించిన తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగామ జిల్లా ఉద్యమ నేత మంతెన మణికుమార్ సీనియర్ నాయకులు మేతే వెంకటయ్య పండుగ నరేష్, కొయ్యడ రవి,ప్రభాకర్ నాయక్, నాగరాజు ,ముత్తు ,సిద్ధిరాల వెంకట్ బింగి నరసింహులు ఘనంగా నివాళులర్పించి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

## షార్ట్ సర్క్యూట్ తో మాజీ సైనికుని ఇల్లు దగ్ధం
### ప్రభుత్వ సహాయార్థమై ఎదురుచూపు





ఆత్మకూరు జూలై 17, మేజర్ న్యూస్ (సూర్య):గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని న్యూ బస్టాండ్ ఏరియాలో మాజీ సైనికుడు పెరుమాండ్ల శ్రీనివాస్ ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయిందన్నారు. సుమారుగా నాలుగు లక్షల విలువైన దుస్తులు ,పరుపులు, ఫర్నిచర్లు గృహపకరణాలు పూర్తిగా కాలిపోయినాయి బాధితుడు శ్రీనివాస్ తెలిపినారు. వీటి అంచనా సుమారుగా నాలుగు లక్షల రూపాయలు అయి ఉంటుంది అని తెలిపినారు. బాధితులు కుటుంబ సభ్యులు అందరూ సాయంత్రం అందాద ఎనిమిది గంటలకు బయట కూర్చుండి ఉండగా లోపల విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది అని బాధిత కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టుకున్నారు. ప్రభుత్వ సహాయం అందించాలని ఆశిస్తున్నామన్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాల అందజేత..





### 115మందికి 36లక్షల 65 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేత...
### పేదల కోసం పరితపించే ఏకైక పార్టీ కాంగ్రెస్...
### ఎమ్మెల్యే మురళీ నాయక్..

మహబూబాబాద్ జులై 17 మేజర్ న్యూస్ (సూర్య)కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని,పేదల అభివృద్ధి కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మురళీ నాయక్ అన్నారు.గురువారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 115 మంది లబ్ధిదారులకు 36 లక్షల 65 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రజా పాలనలో రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు.18 నెలల లోనే ప్రజల మన్ననలు పొందుతూ, కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఎనలేని అభిమానం నెలకొందని అన్నారు. బడుగు,బలహీన వర్గాలు కాంగ్రెస్ కు అండగా నిలవాలన్నారు. గత 10 ఏండ్ల బీఆర్ఎస్ హయాంలో కేవలం కల్వకుంట్ల కుటుంబం తప్ప ,మరెవ్వరూ కూడా బాగుపడలేదని విమర్శించారు. పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు.ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని విశేషంగా కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు, సీఎం సహాయనిధి పథకం కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడీకి పాల్పడిన ముగ్గురి యువకుల అరెస్ట్



### 24 గంటల్లో నిందితులను పట్టుకున్న పోలీసులు
### అభినందించిన ఎస్పీ

కొత్తగూడ, జూలై 17 ( మేజర్ న్యూస్ (సూర్య) గంజాయికి అలవాటు పడి డబ్బుల కోసం కొత్తగూడ లో దారి దోపిడీకి పాల్పడిన ముగ్గురు యువకులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు గూడూరు సిఐ జి. సూర్య ప్రకాష్ తెలిపారు. సిఐ తెలిపిన వివరాల ప్రకారం కేసముద్రం గ్రామానికి చెందిన వాంకుడోత్ సునీల్ కొత్తగూడ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తి కాగా సర్టిఫికెట్ తీసుకోవడం కోసం కళాశాల కు వచ్చి తిరిగి వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు బైక్ మీద వచ్చి అతని చేతిలోని సెల్ ఫోన్ తీసుకుని బలవంతంగా బైక్ పై ఎక్కించుకొని మండలంలోని పెగడపల్లి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి దాడి చేశారని,అతని వద్దనున్న 200 రూపాయలు, బ్యాగ్ తీసుకొని ఏమైనా డబ్బులు ఉన్నాయా అని దాడి చేస్తూ చెక్ చేస్తుండగా అక్కడే గొర్రెలను కాపుతున్న కాపరి మీరు ఎవరు అని ప్రశ్నించగా అక్కడ నుండి వారు పారిపోయారని, అక్కడి నుండి తప్పించుకుని వచ్చిన సునీల్ అతని తండ్రి సహాయంతో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని, బాధితుడు ఫిర్యాదు మేరకు పోలీసులు 24 గంటల్లో పోలీస్ కేసును చేజ్ చేశారని అన్నారు. నిందితులు కొత్తగూడ మండలం పెగడపల్లికి చెందిన మడిపెద్ది వినయ్,నర్సంపేట మండలం చంద్రయ్యపల్లికి చెందిన బోగి రఘు, బానోజీ పేట గ్రామానికి చెందిన పెరుమాండ్ల బాలాజీ అనే ముగ్గురు యువకులు ఈ దాడికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారని, వారి వద్ద నుండి వంద రూపాయల నగదు ఒక సెల్ఫోన్ స్వాధీనం చేసుకున్నారని మడిపెద్ది వినయ్ గతంలో గంజాయి కేసులో అరెస్టు కాబడి వారం రోజుల క్రితమే జైలు నుండి బెయిల్ పై వచ్చాడని వచ్చిన అనంతరం మళ్లీ జల్సాల కోసం ఈ దాడికి పాల్పడినట్లు గూడూరు సిఐ సూర్యప్రకాష్ తెలిపారు.

**యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు : సీఐ సూర్య ప్రకాష్**

యువత డబ్బుల కోసం, జల్సాల కోసం తప్పుదారి పట్టి వారి బంగారు భవిష్యత్తు ను నాశనం చేసుకోకూడదని, గంజాయి లాంటి పదార్థాలకు అలవాటు కాకుండా తల్లిదండ్రులు ఎప్పుడూ పిల్లలను గమనిస్తూ ఉండాలని సి.ఐ సూర్య ప్రకాష్ సూచించారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ పోలీస్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎస్ ఐ కుశ కుమార్, సిబ్బంది భోజ్య నాయక్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను విడనాడాలి.



### ఎస్ఐ మురళీధర్ రాజ్..
### మేఘ్యా తండాలో పోలీసుల కళాజాత...

కేసముద్రం, జూలై 17: ప్రజలు మూఢ నమ్మకాలను విడనాడాలని ఎస్ఐ మురళీధర్ రాజ్ అన్నారు. గురువారంమండలంలోని కోరుకొండపల్లి గ్రామ శివారు మేఘ్యా తండాలో పోలీసులు కళాజాత కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ మురళీధర్ రాజ్ మాట్లాడుతూ..సైబర్ నేరాలు,మహిళలపై జరిగే నేరాలు,మత్తు పదార్థాలు, మూఢ నమ్మకాలు తదితర అంశాల మీద ప్రజలకు అవగాహన కల్పించారు.

## పచ్చని తెలంగాణే లక్ష్యంగా వన మహోత్సవం

### మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి తేజ



దేవరుప్పుల జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచి ఆకుపచ్చని తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందని దేవరుప్పుల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి తేజ అన్నారు. గురువారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్య సిబ్బంది వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. వన మహోత్సవం కార్యక్రమం కింద పెద్ద ఎత్తున ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సరైన సమయంలో వర్షాలు పడాలన్న వాతావరణం సమతుల్యం ఉండాలన్న మొక్కలను కాపాడాలన్నారు. ప్రభుత్వం ఇంటింటికీ మొక్కల పెంపకం కార్యక్రమం చేపడుతుందని మొక్కలు నాటడంతో పాటు కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోజ్ హెల్త్ అసిస్టెంట్ (మేల్) రామకృష్ణ సూపర్వైజర్ సంపూర్ణ ఏఎన్ఎం వసంత ఆశ వర్కర్లు లక్ష్మి అనిత పుష్ప జ్యోతి శైలజ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనాథ వృద్ధ శరణాలయంలో ఇనుముల నాగరాజు జన్మదినోత్సవ వేడుకలు

### అనాథ వృద్ధులకు పండ్లు నిత్యావసర సరుకులు పంపిణీ





దేవరుప్పుల జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని చౌడూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం ప్రేమా సదన్ అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు పండ్లు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి అనాథ వృద్ధుల మధ్య ఘనంగా జన్మదినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. అనంతరం వృద్ధులతో కాసేపు వారు సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాథ వృద్ధుల మధ్య జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషం ప్రేమ ఆప్యాయత కలిగించాయని సమాజానికి ఒక మంచి సందేశాన్ని కలిగించాననే తృప్తి కలిగిందని తెలిపారు. కేకులు కట్ చేయడం బాంబులు కాల్చి వృధా ఖర్చులు పెట్టే బదులు పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా అనాథాశ్రమాలకు వెళ్లి వారికి సహాయం అందించడం ద్వారా మంచి సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుముల నాగరాజు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రజెండాకు పట్టం కట్టాలి.



### సిపిఎం నాయకులు గంధసిరి శ్రీనివాస్.

డోర్నకల్ జూలై 17: మేజర్ న్యూస్ (సూర్య)డోర్నకల్ మండలంలోని గొల్లచర్ల గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ సమావేశం పెంటిక.వెంకట్ రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా సిపిఎం పార్టీ నాయకులు గంధసిరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ.. గొల్లచర్ల గ్రామ ప్రజలు శ్రీలంక ప్రజల్లాగా క్యూబా కేరళ ప్రజల్లాగా ఎర్రజెండా పార్టీ గెలుపు కోసం తీర్పు ఇవ్వాలని గొల్లచర్ల గ్రామ ప్రజలను కోరారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో సిపిఎం పార్టీ వైపు నుంచి సర్పంచ్ గా ఏ రిజర్వేషన్ వచ్చిన పోటీలో సిపిఎం పార్టీ ఉంటుందని పేర్కొన్నారు.శ్రీలంకలో తినటానికి తిండి లేని పరిస్థితుల్లో ప్రజలు ఎర్రజెండాకు అవకాశం ఇచ్చారు,అదేవిధంగా క్యూబా ప్రజలు అమెరికా ఆంక్షలు ఎన్ని పెట్టినకానీ పెట్రోలియం ఉత్పత్తులు నిలిపివేసిన గాని వాటికి ఎదురొడ్డి నిలబడి ఎర్రజెండాను గెలిపించారు. అదేవిధంగా కేరళ ప్రజలు పేదలు లేని రాష్ట్రంగా తయారుచేసిన సిపిఎం పార్టీకి అధికారం ఇచ్చారు అలాగే గొల్లచర్ల గ్రామ ప్రజలు ఎర్రజెండా పార్టీకి అధికారం ఇవ్వాలని కోరారు. గొల్లచర్ల గ్రామం ఒక కమ్యూనిస్టు గ్రామం అట్టి గ్రామంలో సిపిఎం పార్టీ పూర్తి కాలం కార్యకర్తలుగా,నాయకులుగా మేకపోతుల వెంకటరమణ,అయిలి వెంకన్న, సురభి.వెంకన్న,గంధసిరి శ్రీనివాస్, గొడుగు వెంకట్ గార్లు కుటుంబాల కంటే ప్రజలే ముఖ్యమని గొప్ప త్యాగాలు నేటికీ చేస్తున్నారు విప్లవ నాయకులు గొల్లచర్ల గ్రామంలో ఎర్రజెండా పార్టీ కోసం త్యాగం చేస్తూ మరణించిన బొల్లగాని పులయ్య, మంద రాములు, సురభి.వెంకన్న,సత్యనారాయణ,వీరమల్లు, నిమ్మనకొట్టు.బైరాగి, సురభి ఉప్పయ్య, పగిడిపాల పాపయ్య లాంటి కార్యకర్తలు,నాయకులుగా పనిచేసిన త్యాగాలు చేసిన గొప్ప గ్రామం గొల్లచర్ల ఇలాంటి గ్రామాన్ని ఒక్కసారి సిపిఎం పార్టీ వైపు నుంచి గెలిపించాల్సిన బాధ్యత గొల్లచర్ల గ్రామ ప్రజలకు ఉందని కోరారు.ఓట్లను కొనుక్కొని గ్రామానికి వచ్చే నిధులను లక్షల రూపాయలను స్వాహా చేశారు.లక్షల రూపాయలు సంపాదించారు వారు పంచాయతీల పేరుతో లక్షల రూపాయలు తిని తాగుతున్న నాయకులు గ్రామంలోని యువతీ, యువకులను చెడు మార్గంలో నడిపిస్తున్న బూర్జువ పార్టీ నాయకులు మళ్లీ ఓట్లకు వస్తారు వారిని గుర్తించండి. అదేవిధంగా ఎర్రజెండా పార్టీ ద్వారానే దోపిడి వ్యవస్థ పోయి దోపిడీ లేని సోషలిస్ట్ వ్యవస్థ వస్తుందని నమ్ముకుని పేదలకు విద్య,వైద్యం ఉపాధి అవకాశాలు ప్రజలకు అందుతాయని పోరాటాలు చేస్తున్న అనేక త్యాగలు చేస్తూ పనిచేస్తున్న నాయకుల వద్ద డబ్బులు ఉండవు కాబట్టి. ఇలాంటి డబ్బులు తీసుకోకుండా ఎర్రజెండా నాయకులను గెలిపించాలని గొల్లచర్ల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో బొల్లగాని వీరలక్ష్మి,మేకపోతుల అంజయ్య,కొడవండ్ల.సైదులు, పెంటిక.వెంకటరాములు, మేకపోతుల.అంజయ్య, మోటపోతుల.ఓదేశ, రాసాల లింగయ్య,ఓదేశ,రామదాసు, శ్రీధర్,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించిన ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, నీటి పంపకాలు, చెరువుల పునరుద్ధరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులకు సాగునీటి సౌకర్యం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తయ్యేలా చూడాలి. వ్యవసాయానికి జీవం లాంటి నీటి పంపకాలపై నిర్లక్ష్యం సహించబోము, అని హెచ్చరించారు.అంతేగాక, చెరువులు, పైనెంపు పథకాలు, పంప్ హౌస్‌లు, కాలువలు తదితర నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను ప్రశ్నించారు. ఏ ప్రాంతంలో ఏ ప్రాజెక్టు ఏ దశలో ఉందో స్పష్టమైన నివేదిక ఇవ్వాలని ఆదేశించారు..ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ఇరిగేషన్ శాఖ ఇంజినీర్లు, సిబ్బంది, పాల్గొన్నారు.

## చైల్డ్ ప్రొటక్షన్ ఫోరం మండల అధ్యక్షుడుగా సేను రాజేష్

### బాలల హక్కుల పరిరక్షణే మాధ్యేయం

### సామాజిక విద్యావేత్త సేను రాజేష్





దంతాలపల్లి,జూలై 17 (సూర్య న్యూస్): దంతాలపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో భవన్ లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర చైల్డ్ ప్రొటక్షన్ స్టేట్ జనరల్ సెక్రెటరీ డోనికన కుమారస్వామి ఆధ్వర్యంలో చైల్డ్ ప్రొటెక్షన్ మండల అధ్యక్షునిగా సేను రాజేష్ నియామకం చేస్తున్నట్లు ప్రకటించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ శ్రీదేవి మాట్లాడుతూ అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బాలలు ఎదిగే వయసులో తల్లి దండ్రులు గాని,కుటుంబ సభ్యులు గాని,తోటి మిత్రులు, సహచరులు గాని,పరిసర సమాజ సభ్యులు ఎంతో సంయమనంతో, క్రమశిక్షణతో, జాగ్రత్తగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.పిల్లలు తమ చుట్టు ప్రక్కల నెలకొన్న వాతావరణాన్ని, పరిస్థితులను, సంఘటనలను, చర్యలను పరిశీలిస్తూ అనుకరిస్తూ, అనుసరిస్తూ పెరుగుతాయని,అలాంటి సమయాల్లో, సందర్భాల్లో వారు దృఢమైన మనస్తత్వంతో ఉన్నతమైన ఆలోచనలతో గొప్ప వ్యక్తిత్వం గల బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉంటుందని,అందుకు మనమందరం మన వంతుగా పూర్తి సహాయ సహకారాలను చిత్తశుద్ధితో అందించాలని ఆయన కోరారు.పోలీసు స్టేషన్ శాఖ సాయి కృష్ణ,శ్రీనివాస్, విద్యార్థి,నిరుద్యోగ జేఏసి జిల్లా చైర్మన్ పంతం విజయేందర్ స్టేట్ లీడర్ మాట్లాడుతూ బాలల హక్కులు పరిరక్షణ కోసం ఫోరంకు మా తరఫున పూర్తి సహకారం ఉంటుందని, బాలబాలికలపై అక్రమంగా, అనైతికంగా ఎలాంటి దుర్చర్యలు, దుర్ఘటనలు, అకృత్యాలు జరిగినా అందుకు బాధ్యులైన వారు ఎంతటివారైనా కఠినంగా వ్యవహరించి, తగిన శిక్ష పడేటట్లు చూడాల్సివస్తుందని, కాబట్టి అలాంటి ఆలోచనలు చేసేవారు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మసలుకోవాలని హెచ్చరించారు.చట్ట ప్రకారం 18సం.ల లోపు పిల్లలందరూ బాలలేనని, భారత రాజ్యాంగం ఆ బాలలకు కూడా ఎన్నో హక్కులను కల్పించిందని, వాటిని అతిక్రమించిన వారందరూ శిక్షార్హులేనని డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి అన్నారు.14సం.ల లోపు పిల్లలందరూ స్కూల్లల్లో చదువుకుంటూ ఉండాలని అలా కాకుండా వేరే ఎక్కడో ఒకచోట ఏదో ఒక పని చేసుకుంటూ ఉండకూడదని ఆయన చెప్పారు. అలాంటి పిల్లలను ఎవరైనా పనిలో పెట్టుకుంటే, పనిలో పెట్టుకున్న వారితో పాటుగా పెట్టించిన వారు కూడా శిక్షార్హులేనని అన్నారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుమాధవ్ రెడ్డి,ఆర్ఐ రాజు,మార్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# సమాజ సేవ కోసమే లయన్స్ క్లబ్‌లు






పాలకుర్తి, జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య):సమాజ సేవను ప్రధమ లక్ష్యంగా పెట్టుకొని లయన్స్ క్లబులు ఏర్పడినట్టు లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్ హాల్‌లో జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి 25వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది.ఈ సందర్భంగా చారగొండ్ల ప్రసాద్ అధ్యక్షుడిగా, దేవసాని కృపాకర్ ప్రధాన కార్యదర్శిగా, పబ్బ సంతోష్ కోశాధికారిగా ప్రమాణం చేశారు. వారి తో పాటు నూతన కార్యవర్గం కూడా బాధ్యతలు స్వీకరించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి స్థాపించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు సేవలందించడంలో లయన్స్ క్లబులు కీలక పాత్ర పోషించాలన్నారు. పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు, మౌలిక సదుపాయాలు అందించడంలో క్లబ్ ముందుండాలని సూచించారు. సమాజసేవకు అంకితభావం కలిగిన నాయకత్వం ఉన్న లయన్స్ క్లబులు అభివృద్ధికి దారితీస్తాయని అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ, 2025-26 సంవత్సరంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి, క్లబ్‌ను జిల్లాలో ఉత్తమ క్లబ్‌గా నిలబెట్టే లక్ష్యంతో ముందుకు తీసుకుపోయేటట్లు తెలిపారు. అలాగే, పెండింగ్‌లో ఉన్న లయన్స్ క్లబ్ భవనాన్ని పెద్దల సహకారంతో పూర్తి చేయనున్నట్టు చెప్పారు.అదేవిదంగా డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక వైద్యులకు సన్మానం, డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంప్, పాలకుర్తి టెంపుల్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో వృక్షారోపణ, గూడూరు గ్రామంలో 2000 లీటర్ల వాటర్ ట్యాంక్ అందించడం, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి బియ్యం పంపిణీ, మహిళలకు చీరల పంపిణీ, జర్నలిస్టులకు జర్నలిస్టుల దినోత్సవ సందర్భంగా సన్మానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి ప్రముఖులు మాజీ గవర్నర్ కన్నా పరశురాములు, జిల్లా ఉపగవర్నర్లు నరహరి సుధాకర్ రెడ్డి, పుట్ట హరి కిషన్ రెడ్డి, క్యాబినెట్ సెక్రటరీ ప్రకాశం, రీజియన్ చైర్మన్ చంద్రగిరి శ్రీనివాస్, జోన్ చైర్మన్ శీల చంద్రశేఖర్, క్లబ్ చార్టర్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాఘవరావు, రేవూరి రమణారెడ్డి, గంగిశెట్టి ప్రమోద్ కుమార్, కృష్ణ జీవన్ బజార్, వెంకట్ రెడ్డి, శారద, మంద బుచ్చిరెడ్డి, పల్లెపాటి జయపాల్ రావు, రాపాక విజయ్, నంగునూరి రవీందర్, అల్లాడి వెంకటేశ్వర్లు, నాగమళ్ళ సోమేశ్వర్, చిదురాల మహేందర్, జోడు యాకన్న, గజ్జి సంతోష్ కుమార్, అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి



పాలకుర్తి జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులకు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని స్వయంగా లబ్దిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద అవసరమైన కుటుంబాలకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందించడం ఎంతో సంతోషకరమైన విషయం. ప్రతి ఒక్కరికి ప్రభుత్వంతో నేరుగా సహకారం అందించడానికి ఇది గొప్ప వేదికగా నిలుస్తోంది, అని పేర్కొన్నారు.మండలాల వారీగా లబ్దిదారులకు పంపిణీ చేయబడిన వివరాలు ఇలా ఉన్నాయి పాలకుర్తి మండలం 39 లబ్దిదారులకు రూ. 13,59,500,దేవరుప్పుల మండలం 20 లబ్దిదారులకు రూ. 7,82,000,కొడకండ్ల మండలం19 లబ్దిదారులకు రూ. 5,00,500,రాయపర్తి మండలం 38 లబ్దిదారులకు రూ. 12,04,500,పెద్దవంగర మండలం 19 లబ్దిదారులకు రూ. 6,75,700 తొర్రురు మండలం 17 లబ్దిదారులకు రూ. 5,23,000,తొర్రురు పట్టణం 6 లబ్దిదారులకు రూ. 1,86,000 మొత్తం 158 లబ్దిదారులకు రూ. 52,35,700 సీఎం సహాయనిధి ద్వారా మంజూరైంది.ఈ సందర్భంగా లబ్దిదారులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచుతూ, ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు లబ్దిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..

## అభివృద్ధి,నిరుపేదల సంక్షేమం ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు





కేసముద్రం,జూలై 17 : నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడమే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆదేశానుసారం గురువారం అల్లం నాగేశ్వర్ రావు ట్రాన్స్ పోర్ట్ అథారిటీ జిల్లా సభ్యులు,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు రావుల మురళి, సీనియర్ నాయకులు తేరాల శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులతో కలిసి కేసముద్రం మున్సి పాలిటీ పరిధిలోని లక్ష్మినగర్, బ్రహ్మగారి తండా, కిష్టాపురం, జమలాపురం, బీసీ కాలనీ, లచ్చిరాం నాయక్ తండాలలోని ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..పార్టీలు, రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తాం అని ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మొదటి విడతలో కేసముద్రం పట్టణానికి 88 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో ట్రాన్స్పోర్ట్ అథారిటీ మహబూబాబాద్ జిల్లా సభ్యులు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మురళి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బానోత్ బాలు నాయక్, జల్లంపల్లి శ్రీనివాస్,బధ్య నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఓలం రమేష్, ఎండీ ఆయుబ్ ఖాన్,చింత కుంట్ల యాదగిరి,తేరాల శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గణేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్, ఎండీ రషీద్ ఖాన్, మాజీ ఉప సర్పంచ్ రఫీ,ఎండీ తాజోదిన్,అల్లం నిరంజన్,బనిశెట్టి వెంకటేష్, చెడుపల్లి ఎలందేర్,గొట్టం రమేష్, ముజ్జు షేక్, కోదండ పాణి,ఎండీ రఫీ,హరి కృష్ణ, ఎండీ సమీర్, ఆగే శ్రీను, సేవల్ శ్రీను, విక్కి, దాస్యం లక్ష్మణ్, ప్రేమ్, సుందర్ వెంకన్న తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది





## ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

## ఆత్మకూరు దామర మండలాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ

## పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు జూలై 17, మేజర్ న్యూస్ (సూర్య):గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలోని జిఎస్ఆర్ గార్డెన్లో ఆత్మకూరు దామెర మండలాల పరిధిలోని గ్రామాలలో పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. అంతకుముందు రేషన్ డీలర్లు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆత్మకూరు మండలానికి చెందిన 428 మంది లబ్ధిదారులకు, అలాగే దామెర మండలానికి చెందిన 518 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. గత 18 నెలలుగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు, మార్పులు, చేర్పుల కోసం పదేళ్లపాటు నిరీక్షణ చేశారని, రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దూరమయ్యాయి అని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని, అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో ముందుకు సాగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ కే నారాయణ, ఆత్మకూర్ మండల తహసిల్దార్ ఎన్ జగన్ మోహన్ రెడ్డి , దామెర మండల తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ , మాజీ జెడ్పిటిసిలు ,మాజీ ఎంపీపీలు, మాజీ ఎంపిటీసీలు, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు మండల సమన్వయ కమిటీ సభ్యులు, ఏ ఏం సి చైర్మన్లు పిఏసిఎస్ మాజీ చైర్మన్ లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మండల అధికార ప్రతినిధులు మండల ప్రధాన కార్యదర్శులు కాంగ్రెస్ శ్రేణులు రేషన్ కార్డు లబ్ధిదారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి



భీమదేవరపల్లి, జూలై 17(మేజర్ న్యూస్ సూర్య):గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని వంగర ప్రభుత్వ వైద్యాధికారిని డా.రుబీనా సూచించారు. గురువారం వంగర ఉన్నతశ్రేణి ప్రభుత్వాసుపత్రి లో గర్భిణులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆషాడం సందర్భంగా మహిళలు చేతులకు గోరింటాకు వేసుకోవడం సాధారణమేనని, అయితే ప్రెగ్నెన్సీ సమయంలో మార్కెట్‌లో దొరికే కెమికల్ మెహందీ, హెయిర్ డై వంటి ప్రమాదకరమైన రసాయనాలతో కూడినవి వాడటం వల్ల చర్మ సంబంధ సమస్యలు, అలర్జీలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరు సహజ సిద్ధమైన హెర్బల్ గోరింటాకునే వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వాణి, ఏఎన్ఎం స్వరూప, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందించాలి..







### సిజేరియన్ ప్రోత్సహించవద్దు..
### త్వరలో పాయిజన్ కేసులకు ప్రత్యేక వైద్య సేవలు ...
### ఎమ్మెల్యే మురళీ నాయక్...

మహబూబాబాద్ జులై 17 మేజర్ న్యూస్ (సూర్య)మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ దవాఖానను ఎమ్మెల్యే మురళీ నాయక్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడే వారి వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని పరామర్శించారు.హాస్పిటల్ లో వైద్య సేవల పై ఆరా తీశారు.మెడలో స్టేతస్కోప్ వేసి పలువురి కి వైద్య సేవలు అందించారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ల తో రివ్యూ మీటింగ్ నిర్వహించి సిజేరియన్ ఆపరేషన్లను ప్రోత్సహించవద్దన్నారు.పేద,మధ్య తరగతి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.త్వరలో పాయిజన్ కేసులకు అధునాతన వైద్య సేవలు అందించేందుకు స్పెషల్ డయాలసిస్ వార్డు ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాగా నెలకు ఒక్కసారి ప్రభుత్వ దవాఖాన ను ఎమ్మెల్యే సందర్శించడం పట్ల సామాన్య ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలోసూపరింటెండెంట్ నాథుల శ్రీనివాస్,మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.వెంకట్ లకావత్,ఆర్ ఎం ఓ డా.జగదీశ్వర్, డాక్టర్లు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటీ పరిధిలో ఫాగింగ్ చేపట్టాలి..
### మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్ కు వినతిపత్రం అందజేత...



కేసముద్రం, జూలై 17:కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాలలో దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ని మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్ ప్రభాకర్ కుభారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో వినతి పత్రం అంద జేశారు.ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ వర్షాకాల సీజన్ నేపథ్యంలో విలీన గ్రామాలలో దోమల బెడద ఎక్కువైందని, పగలైనా రాత్రి అయినా కంటిమీద కునుకు లేకుండా పోతుందన్నారు.దోమల వలన ప్రజలు విష జ్వరాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులు స్పందించి తక్షణమే దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని, సైడ్ కాలువలలో ఆయిల్ బాల్స్ వేయించాలని, పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జన్ను రాజేందర్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద మన్యం ప్రజలకు బట్టలు,
### విద్యార్థులకు పెన్నులు పెన్సిలు, పంపిణీ...
### బనిశెట్టి విజయ వెంకటేష్ లను
### అభినందించిన పెద్దాడ యోహాను..



కేసముద్రం, జూలై 17: మహబూబాద్ జిల్లా కేసముద్రం కు చెందిన పి డి ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు బనిశెట్టి వెంకటేష్ విజయ ల ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపేద ప్రజలకు విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం మన్యంలో మహాఘనుడు సువార్త ప్రోగ్రామ్ ద్వారా యోహాన్ ఆధ్వర్యంలో, తూర్పుగోదావరి జిల్లా లోని మన్యం ప్రాంతం లోని ట్రైబల్, రంపచోడ వరం,మారేడు మిల్లి, మండలాలలోని బొద్దులూరు,డోల గండి, కంచర్లపాడు, దూకిసిడి గా,పొట్లవాల, బొజ్జల గొంది, కుట్రవాడ, గ్రామాలలోని నిరుపేద ప్రజలకు,విద్యార్థినీ విద్యార్థులకు, బట్టలు, టీషర్ట్స్,పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. కాగా నిరుపేదలకు సేవ, సహాయ కార్యక్రమాలు చేయడం అభినందనీయ మని, గత ఐదు సంవత్సరాలుగా ఈ ప్రాంతాలలో చేస్తున్న వీరి సహాయాన్ని బట్టి దేవుడు ఇంకా వీరిని దీవించాలని, మన్యంలో మహాఘనుడు సువార్త నాయకులు పెద్దడ యుహన్ హరి బృందం ఆనందం వ్యక్తం చేశారు.విజయ వెంకటేష్ లు మాట్లాడుతూ ఆ దేవుడి దీవెనలు ప్రజల ఆశీర్వాదాల ద్వారా రాబోయే రోజుల్లో దేశ వ్యాప్తంగా అనేక నిరుపేద ప్రజలు విద్యార్థిని విద్యార్థులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాల యేసు శైలేష్ సామ్యూల్ రవి సాగర్ స్టీఫెన్, రాజు, దివ్య జాన్,గ్రేసి,దెబోర జ్యోతి, శ్రీజ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి రైతులకు సాగునీరు విడుదల చేయాలి



### మాజీ మంత్రి దయాకర్ రావు ఆధ్వర్యంలో నీళ్ల కోసం మరో ఉద్యమం చేస్తాం
### సమీక్షల పేరిట ఎమ్మెల్యే కాలయాపన
### నేడు పాలకుర్తిలో మాజీ మంత్రి దయాకర్ రావు కాల్వల పరిశీలన
### బి.ఆర్.యస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య)పాలకుర్తి నియోజకవర్గంలోని రైతులు తీవ్ర వర్షాభావ ప్రభావంతో నీళ్లు లేక నార్లు, కంది, పెసర వంటి పంటలు ఎండిపోతున్నాయని, రైతులు అరిగోస పడుతున్న పట్టించుకోకుండా ఎమ్మెల్యే సమీక్షల పేరిట కాలయాపన చేస్తున్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ మండిపడ్డారు. పాలకుర్తి మండల కేంద్రం లో ని పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ వర్షాలు లేక బోర్లు ఎండిపోయి రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, పాలకులకు ముందస్తు ప్రణాళిక లేకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేపు ఉదయం 8 గంటల వరకు రైతులకు సాగునీరు అందివ్వాలని, నీరు విడుదల చేయనట్లయితే రైతులతో కార్యాచరణగా రూపొందించి బీఆర్ఎస్ పార్టీ నీళ్ల కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు.మాజీ మంత్రి దయాకర్ రావు నేడు ఉదయం కాల్వల పరిశీలనకు పాలకుర్తి కి వస్తున్నారని తెలిపారు. నీళ్లు విడుదల చేయనట్లయితే మాజీ మంత్రి దయాకర్ రావు ఆధ్వర్యంలో రైతుల మేలు కొరకు, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మేమే గేట్లు తెరిచి నీళ్లు విడుదల చేస్తామన్నారు. ఎన్ని కేసులు పెట్టిన భయపడి లేదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి దయాకర్ రావుకు రైతులు ఫోన్ చేసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, దయాకర్ రావు హయాంలో రైతులకు మూడు పంటలకు నీళ్లు అందించామని, ఇప్పటికైనా రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని సాగునీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి తర్వాత ఉన్న అశ్వరావుపల్లి, జనగామ కు సాగునీరు తరలిస్తున్న ఇక్కడ ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి సొసైటీ వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు కడుదుల కర్ణాకర్ రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కత్తి సైదులు, బానోత్ మహేందర్ నాయక్,కందుకూరి రాజేంద్రచారీ, గూడ రాఘవులు,లాకావత్ వెంకట్ నాయక్, కమ్మగాని మధు,బేరెల్లి రవి వర్మ, ఇంతల కృష్ణమూర్తి,కొల నారాయణ, ఉప్పల సాయితదితరులు పాల్గొన్నారు.

# పలువురి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు...





వెంకటాపూర్(రామప్ప) జూలై 17 మేజర్ న్యూస్ సూర్య:మండలంలోని పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేసి పలువురినిపరమా ర్శించి ఆర్థిక సాయం అంద జేసిన బారాస పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు. వివరాల్లోకి వెళితే వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన పిఏసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్ కుటుంబ సభ్యులు అనా రోగ్యంతో బాధపడుతుంటే వారిని పరామర్శించారు. అనంతరం రామంజపూర్ గ్రామంలో మండల మాజీ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గారి తల్లి సంవత్సరిక కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం వెళ్తుల్లపల్లి గ్రామానికి చెందిన మలిదశ ఉద్యమకారుడు గన్నెబోయిన రాజు కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందారు వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబా నికి పార్టీ ఎల్లవేళలా అందు బాటులోఉంటదనితెలిపారు. అనంతరం వెంకటాపూర్ పట్టణానికి చెందిన గుర్రం వెంకటస్వామి కోడలు ప్రవళిక మరణించగా వారి కుటుంబానికి 5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణ, రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ కాసర్ల కుమార్,జిల్లా సీనియర్ నాయకులు చంటి భద్రయ్య, భూక్య జంపన్న, మాజీ సర్పంచ్ సాదా యాదగిరి, మాజీ ఎంపీటీసీ వీరమల్లు, సుధాటి సంపత్ రావు,వెళ్తుర్లపల్లి మాజీ సర్పంచ్ జగన్ మోహన్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు శంకర్, వెంకటాపూర్ పట్టణ అధ్యక్షులు నర్ర భద్రయ్య, అల్లిమియా, సోషల్ మీడియా వారియర్స్ చిగురు దేవేందర్, కార్మిక శాఖ మండల అధ్యక్షులు మొలుగూరి మహేందర్,శెట్టి శ్రీధర్,తోట సంపత్, బొంతల శ్రీనివాస్, చిట్టి మల్ల ఓం ప్రకాష్,పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



పెద్దవంగర, జులై 17, (సూర్య న్యూస్)లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి లబ్ధిదారులకు అందించారు. గురువారంపాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి పాల్గొని పెద్దవంగర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 18 మంది లబ్దిదారులకు గాను మొత్తం ఆరు లక్షల 15 వేల 700 రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ,మండల బిసి సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల ఎస్టిసెల్ అధ్యక్షుడు సీతారాం నాయక్. మండల సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్, గోపాల్ నాయక్, మండల యూత్ ఉపాధ్యక్షుడు ఆవుల మహేష్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, విమల్ నాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకోవాలి




### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్

జనగామ జిల్లా ప్రతినిధి జులై 17(సూర్య):-జనగామ జిల్లా నర్మెట మండలం తాసిల్దార్ఎండి అజీమ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం బోట్ల శేఖర్ మాట్లాడుతూ నర్మెట మండలంలో వర్షాభావ పరిస్థితులతో దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి వర్షకాలం ప్రారంభమై 2 నెలలు కావస్తున్న మండలంలో సరైన వర్షాలు కురవక రైతులు వేసిన పత్తి నాటు వేసిన వరి ఇతర పంటలు ఎండి పోతున్నాయి. ఎండకాలం తలపించే విదంగా ఎండలు కొడుతున్నాయి దీనితో గడ్డి ఎండిపోయి పశువులకు మేత దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయి అప్పుల ఊబిలో ఉన్న రైతులు ఈ సంవత్సరం కూడా అప్పు తెచ్చి పంటలు వెయ్యగా మొదట్లోనే పంటలు ఎండిపోతున్నాయి. నాటు వేయడానికి పోసిన నారు ముదిరిపోయింది. కొంత మంది రైతులు రెండు సార్లు విత్తనాలు వేయడంతో రైతులకు అదనపు భారం పడింది. చెరువు %ఒ% కుంటాలు నింపకపోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కావున ఈ క్రింది సమస్యలు పరిష్కరించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాము.దేవాదుల ప్రాజెక్ట్ ద్వార మండలంలోచేరువు కుంటలు నింపి రైతుల పంటలు కాపాడాలి.రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు ఉచితంగా అందించాలి.వర్షాభావ పరిస్థితులలో ఎండిన పంటలకి ఎకరానికి 50 వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలిఅనిడిమాండ్ చేశారు లేని పక్షంలో రైతులను సమీకరణ చేసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారూ ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ప్రజ్ఞాపూర్ నర్సింలు మండల నాయకులు పండుగ రాజారాం రమేష్ కుమార్ రాజు సుధాకర్ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# బహుజన సమాజ నిర్మాణమే లక్ష్యంగా పనిచేయాలి







### బిఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గా మబ్బు ఉదయ్

### -బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నం

జనగామ జిల్లా ప్రతినిధి జులై 17(సూర్య):-బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ ఆదేశాల మేరకు జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి నీర్మాల రత్నం ,జిల్లా ఇంచార్జ్ జెరిపోతుల మల్లయ్య పాల్గొని పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,దేవరుప్పుల మండలానికి చెందిన మబ్బు ఉదయ్ ని పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ గా నియమిస్తున్నట్లు తెలిపారు.అనంతరం రానున్న రోజుల్లో బహుజన సమాజాన్ని నిర్మించే వరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఎస్సి,ఎస్టీ,బిసి,మైనారిటీ ల కోసం ఏ రాజకీయ పార్టీ లు కూడా పనిచేయవని,కేవలం బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే పనిచేస్తుందని అన్నారు.తదనంతరం మబ్బు ఉదయ్ మాట్లాడుతూ బెహెన్ జీ మాయావతి నాయకత్వంలో ప్రజలందరిని చైతన్యపరుస్తూ ఏకంచేసి కాన్షిరాం ఆశయాల సాధనకై బహుజన రాజ్యాధికార స్థాపనకు సాయశక్తుల కృషి చేస్తానని తెలియచేస్తూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి,జిల్లా ఇంచార్జ్,అధ్యక్షులకు,నియోజకవర్గ నాయకులకు ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తాండ్ర అఖిల్,జిల్లా ఈసి మెంబెర్ తాండ్ర లావణ్య, నాయకులు తాండ్ర సిద్దులు, చిలుముల అర్జున్,గాదెపాక దాసు,మాచర్ల హరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యతిరాజారావు జయంతి వేడుకలు



పెద్దవంగర, జులై 17, (సూర్య న్యూస్)ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో సంచలనం సృష్టించిన మాజీ మంత్రి దివంగత నెమరుగొమ్ముల యతి రాజారావు జయంతి వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. గురువారం మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో యతిరాజారావు 95వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కుమారులు నెమరు గొమ్ముల ప్రదీప్ రావు, ప్రవీణ్ రావు, అభిమానులతో కలిసి పూలమాలవేసి, పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయంలో సుదీర్ఘ కాలం పాటు రాజకీయ ఉద్దండుగా పేరుగాంచిన మహానేత,బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో రకాల సేవలను అందిస్తూ అనునిత్యం ప్రజల కోసమే పరితపించిన మహెూన్నతమైన వ్యక్తి యతి రాజారావు మాత్రమేనని, ఆయన యొక్క సేవలను మరచిపోలేమని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు ముత్తినేని శ్రీనివాస్,తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, చిలుసాని మల్లేష్, బొల్లు వెంకన్న, ఎర్రగొర్ల రమేష్, చట్టు యాకన్న, గుమ్మడవెల్లి వెంకటేశ్వర్లు,దండుగల ఎల్లయ్య, పల్లె కొమరమల్లు, దూదేకుల సైదులు, సాయిని వెంకన్న, కేశబోయిన మాధవి, శ్రీరాం రవీందర్,తంగళ్ళపల్లి కిరణ్ చారి, వెల్మ బీరన్న, ఉమ్మనబోయిన సంపత్ కుమార్, సుధాకర్, జోష్, మధు, అజయ్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### సీతానగరం పాఠశాలలో ఉచిత నోట్స్ పంపిణీ

### ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ బుక్ పంపిణీ శుభపరిణామం

### ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్.




గూడూరు జూలై 17 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని సీతానగరం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత నోట్ బుక్స్ ను కాంప్లెక్స్ సిఆర్పి భావ్సింగ్, విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు అందించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు. పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయడం శుభ పరిణామమని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గూడూరు బాయ్స్ కాంప్లెక్స్ సిఆర్పి హౌసింగ్, అంగన్వాడి మేడం శ్రీలత, తల్లిదండ్రులు తాటి సురేష్, దేవేందర్ లు పాల్గొన్నారు.